ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 19, జులై 2023 16 పేజీలు



రూ.2.60కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

16లో



# సాదాబైనామాల.. సాగదీత



## రైతులకు తప్పని ఎదురుచూపులు
## ఆఫీసుల్లోనే మూలుగుతున్న దస్త్రాల కట్టలు

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** ముచ్చటగా మూడేళ్ళు గడిచిపోతున్నా సాదా బైనామాల దరఖాస్తులు రెవెన్యూ కార్యాలయాల్లోనే కట్టలుగా ములుగుతున్నాయి. ఫలితంగా రెవెన్యూ సమస్యలు గ్రామీణ ప్రాంతంలో రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. ఇదిలా ఉంటే జూన్ 2,2014కు ముందు తెల్ల కాగితాల మీద క్రయవిక్రయాలు జరిపిన చిన్న, సన్నకారు రైతుల భూములను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం సాదా బైనామాల కింద మీ సేవ కేంద్రాల ద్వారా రైతులు నుండి దరఖాస్తులు స్వీకరించింది. ఈ ప్రక్రియ 10 నవంబర్ 2020 వరకు కొనసాగింది.

ముచ్చటగా మూడేళ్ళు గడిచిపోతున్నా రైతుల నుండి స్వీకరించిన సాదా బైనామాల దరఖాస్తులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో నిత్యం అనేక మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం 2016లో సాదాబైనామాలకు శ్రీకారం చుట్టింది. దీనితో అనేక మంది లబ్ధిదారులకు ఉపశమనం కలిగించినప్పటికి రెండో దఫా 2020లో మరో మారు సాదాబైనామాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే అక్టోబర్ 23,2020లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుట్టింది. ఈ ప్రక్రియ సాదాబైనామాల దరఖాస్తులను ఎలా పరిష్కరించుకోవాలో స్పష్టత ఇవ్వకపోవడంతో అటు 2లో...



మాట్లాడు తున్న కలెక్టర్, కమిషనర్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖమ్మం డీపీఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీస్ అధికారులతో వర్ష పరిస్థితులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచన ప్రకారం.. జిల్లాలోని సింగరేణి, కామేపల్లి మండలాల్లో 100 మి.మి.పైగా రఘునాథపాలెం, ఏన్కూర్, ఖమ్మం రూరల్ మండలాల్లో 60 నుంచి 100 మి.మి. వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఉరుములు, పిడుగులతో ప్రాణ నష్టం జరుగుతున్నట్లు, వీటి నివారణకు దామిని యాప్ డౌన్‌లోడ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 2లో...

## జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు
## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

9లో..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అధికారులు అందుబాటులో ఉండాలి

-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

## భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అపమ్రత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల



16లో..

# భూ దందాలకు పాల్పడుతున్న ఐదుగురి అరెస్ట్

2లో...

-రిమాండ్‌కు తరలింపు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** భూదాన కమిటీ సభ్యులమని చెప్పుకుంటూ అమాయక పేద ప్రజల నుండి లక్షలాది రూపాయలు వసూళ్ళు చేసి ప్రైవేటు పట్టా భూములను ఆక్రమించేలా ఉసిగొల్పుతూ మోసం చేస్తున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ పీవీ గణేష్ తెలిపారు. ఈనెల 15న ఖమ్మం నగర సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో గల ప్రైవేటు భూములను ఆక్రమించి



# తాలిపేరు గేట్లు ఎత్తివేత

-9493 క్యూసెక్కుల నీరు విడుదల

2లో...

**చర్ల ప్రభాతవార్త:** ఎగువనున్న ఛత్తీస్‌గఢ్‌లో గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు తాలిపేరు ప్రాజెక్టులోకి క్రమక్రమంగా వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్టుకు చెందిన

## రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి..)

దామిని యాప్‌తో పిడుగుల గురించి ముందస్తుగా తెలుసుకొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, పరిస్థితులను ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాలన్నారు. పీఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ ఇంజనీర్లు సంబంధిత తహసల్దార్లతో టచ్‌లో ఉండాలన్నారు. ఇరిగేషన్ ఏఈలకు వారి వారి పరిధిలోని చెరువులు, కుంటలు, నీటి వనరులపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. వాగులు పొంగిపొర్లి కల్వర్లు వద్ద ప్రవాహం అధికమైన చోట రాకపోకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రమాదానికి ఆస్కారం ఉన్న రహదారిని మూసేయాలని, రాకపోకలు జరపకుండా భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదమున్న చెరువుల వద్ద ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వర్షంలో చేపలు పట్టుటకు వెళ్లకుండా చూడాలన్నారు.

లోతట్టు ముంపు ప్రదేశాల్లో వర్షపు నీరు ఇండ్లల్లోకి రాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రధాన కార్యస్థానంలోనే ఉంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, అదనపు డీసీపీ ఏఎస్‌సీ బోస్, ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్, ఆర్‌డీఓ సూర్యనారాయణ, ఎస్డీసీ దశరథం, ఏసీపీలు, తహసీల్దార్‌లు, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భూ దందాలకు పాల్పడుతున్న ఐదుగురు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

గుడిసెలు వేసి, దురాక్రమణకు పాల్పడేలా ప్రోత్సహించిన 13 మందిపై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులలోని ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వెలుగుమట్ల ప్రాంతంలో నివాసం ఉంటున్న నిందుతుల కొప్పేర వెంకన్న, వాకబోయిన రాములు, బరిగెల జయమ్మ, బుడిగే రాములు, బానాల లక్ష్మణాచారితో పాటు మరో 8 మంది ఒక మూఠాగా ఏర్పడి ఆయా ప్రాంతాలలోని ప్రైవేటు భూమి పట్టాదారును బెదిరించి వారి నుండి లక్షల రూపాయల డిమాండ్ చేసి సగం డబ్బులు తీసుకొని మిగిలిన డబ్బుల కోసం డిమాండ్ చేశారని, భూమి యాజమానులు ఇవ్వకపోవడంతో ఇదే అదునుగా భావించిన ముఠా సభ్యులు ఇళ్లులేని అమాయక పేద ప్రజలకు త్వరలోనే పట్టాలు ఇప్పిస్తామని నమ్మించి వారి నుండి రూ.10వేల నుండి లక్ష వరకు వసూళ్ళు చేసి ప్రైవేటు భూములను అక్రమించేలా ప్రోత్సహించారని తెలిపారు.

నిందుతులపై భూముల దురాక్రమణకు ప్రయత్నించడం, పోలీసు విధులను అడ్డుకోవడం, మారణాయుధాలు కలిగి ఉండటం వంటి కారణాలతో నింధుతులపై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో ఎనిమిది మంది నిందుతుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందుతులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

### జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

**కరకగూడెం,ప్రభాతవార్త:**

భగభగమండే ఎండ వేడిమి నుంచి వర్షాకాలం ఉపశపనం కల్గించినా వ్యాధుల ముప్పు మాత్రం వెంటాడుతుంటుంది. వర్షాకాలంలో సహజంగా సీజనల్ వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుంది. ఈ పిరిస్థితి నుంచి ఎలా ఉపశమనం పొందాలనేది తెలుసుకుందాం.





వర్షాకాలంలో ఆహ్లాదకరంగా ఉన్నా ఆరోగ్యపరంగా అంత మంచిది కాదు. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు వెంటాడుతుంటాయి. ముఖ్యగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఇతర వైరల్ వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలం సాధ్యమైనంతవరకు ఆరోగ్యా న్ని పరిరక్షిం చుకునే ప్రయత్నాలు చేయల్సి ఉంటుంది. వానలు కురుస్తు న్నాయి.. వాతా వరణ ంలో వస్తున్న మార్పుల దృష్ట్యా వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. సరైన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ప్రతి పది మందిలో నలుగురికి జలుబు, ఇద్దరికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వైరల్ జ్వరాలు అకస్మాత్తుగా సోకుతాయి. తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. తీవ్ర మైన తలనొప్పి, ఒళ్లు నొప్పుల మధ్య నిసత్తు వగా మారి పోతారు. కొందరిలో వంటిపై దద్దుర్లు, వాంతులు, అరుదుగా విరేచ నాలు కనిపిస్తాయి. మరికొందరిలో జలుబు వంటి లక్షణాలేవి లేకుండానే జ్వరాలు వస్తాయి. మలేరియా, డెంగి. చికెన్ గున్యా వంటివి వైరల్ ఫీవర్ కిందకే వస్తాయి.

**ప్రభావం**

శరీరంలోని కణాలమీద వైరస్ దాడి చేస్తుంది. చాలావరకు వైరల్ ఫీవర్‌తో శరీరం పైభాగం ఎక్కువగా ప్రభావిత మవుతుంది. ముఖ్యంగా శ్వాస వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. వైరస్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటే నరాల మీద దాడి చేస్తుంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తు తాయి. వైద్యుల సలహాలు సూచనలు పాటించండి.

**పరిశుభ్రత తప్పనిసరి!**

వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సార్లు శ్వాస నాళాల ద్వారాకూడా వ్యాపిస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు వైరల్ ఫీవర్ వస్తుంది. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉన్నది. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. ఇంటి ఆవరణలో పూల తోట్లలో నిలిచిన నీటిని తొలగించటంతో పాటు పాత టైర్లు. పాత డబ్బాలో నిలిచిన నీటిని తొలగించాలి. ఇంటి పరిసరాల్లో దోమలు విజృంభించ కుండ సరైన జాగ్రత్తలు పాటించాలి.

**దోమల రక్షణ జాగ్రత్తలు**

వర్షాకాలంలో ఇంటి చుట్టూ నిలిచిన నీటిని, మురికి నీటిని తొలగించండం ద్వారా మలేరియా, డయేరియా, డెంగ్యూ, జర్వం లాంటి సీజనల్ వ్యాధుల నుంచి మననిమనం రక్షించుకోవచ్చు ఇంట్లోకి దోమలు రాకుండా సాయంత్రం సమయంలో కిటికీలు తులుపు మూసిఉంచాలి. ఎల్లప్పుడూ దోమతెరలు వాడాలి, చిన్నపిల్లలు ఉంటే పొడావాటి స్లీవ్‌లు మరియు పొడవాటి ప్యాంట్లు ధరించడం మంచింది..

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర బృందం

*అనంతగిరి, జూలై 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రాష్ట్ర నోడల్ అధికారి శ్రీహరి పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రా ష్ట్ర వ్యాప్తంగా మహిళల గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళల నుండి మంచి స్పందన వస్తున్నట్లు, గతంలో ఉన్న పరీక్షలతో పాటుగా ఇప్పుడు 137 రకాల పరీక్షలు అ ందుబాటులోకి వచ్చినట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన సిబ్బందిని అభినందించారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, డాక్టర్లు రాగమౌనిక, హరినాథ్, హత్యానాయక్, శ్రీశైలం, యాదగిరి, కళాశావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ, రమ పాల్గొన్నారు.

## సాదా బైనామాల సాగదీత

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ యంత్రాంగం, ఇటు వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. సాదా మైనమాల దరఖాస్తులు మీ సేవా కేంద్రాల ద్వారా చేసుకున్నప్పటికి సదరు భూములు దర్జాగా ధరణి పోర్టల్ ద్వారా ఇతరులకు అమ్ముకుంటున్న అడ్డుకట్ట వేసే అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని రుపేద రైతులను అక్కున చేర్చుకోవడానికి రైతుల నుండి సాదాబైనామాల రూపంలో సేకరించిన దరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయాల్లోనే కాగితం కట్టలుగానే నేటికి ములుగుతున్నాయి. ఏండ్లు గడిచిపోతున్న సాదాబైనామాలపై ప్రభుత్వం సంబందిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడంతో క్షేత్రస్థాయి అధికారులు సందిగ్ధంలో పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల వారీగా వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేయిస్తారో వేచి చూడాల్సిందే.

## తాలిపేరు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి..)

25 గేట్లకు గాను పదిహేను గేట్లను అడుగుమేర ఎత్తి తొమ్మిది వేల నాలుగు వందల క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతంలోని తాలిపేరు రోటెంతవాగు, చింతవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద తాకిడి మరింత పెరిగితే ప్రాజెక్ట్‌కు చెందిన అదనపు గేట్లను సైతం ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తామని తాలిపేరు ఏఈ ఉపేందర్ తెలిపారు. ప్రస్తుతం తాలిపేరు నీటిమట్టం 72 మీటర్లుగా నమోదైఉంది. ఇన్‌ఫ్లో 8200 క్యూసెక్కులు ఉంది.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, జూలై 18 ప్రభాతవార్త*

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజ నేయసా ్వమి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు మిట్టపల్లి నరేష్ ధర్మపత్ని నీరజ, కుమారులు ఉజ్వల్ కేతన్, రామ్, సత్యం, ధర్మపత్ని గోపమ్మ, అశోక్, వెన్నెల, ఆకాంక్ష, వర్షిత్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేష తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం, జూలై 18 ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక కెజిబివి పాఠశాలను మంగళ వారం సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడారు. పాఠశాల పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వారికి కావాల్సిన మందులను అందు బాటులో ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించా లన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో లింగారెడ్డి, ఎపివో నగేష్, స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్షంలో గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

*నడిగూడెం, జూలై 18 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె 13వ రోజుకు చేరింది. మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం వర్షంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బొల ్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రం అందజేసేందుకు కోదాడ వెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న మాట్లాడుతూ 13 రోజులు అయినా ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. సమ్మె నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు నాగరాజు, నాగభూషణం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారిన ఇంటికూల్చివేత

**- మధిర ఎస్సీకాలనీలో ఘటన**

మధిర,జూలై18(ప్రభాతవార్త

మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీలో హక్కుబాద్యతలపై ఆధిపత్యం చూపుతూ ఓ ఇంటిని కూల్చివేయడం వివాదస్పదంగా చర్చనీయాంశంగా మారింది. కాలనీలోనే నివాసముంటున్న మోరె చిన్నమ్మాయి(80) అనే వృద్దురాలికి చెందిన ఇంటికి సంబందించి హక్కుపత్రాలను ఆమె బాగోగులు చూసుకుంటున్న కొడుకు కుటుంబంకు బదలాయించింది. ఈమేరకు ఆమె కోడలు మోరెభూషణమ్మపై గతకొంతకాలం క్రితమే మున్సి పాలిటీలో నమోదైయింది. అయితే వృద్దురాలు చిన్నమ్మాయి అల్లుడు గద్దలచిన్ని అనే వ్యక్తి ఇటీవలి మృతిచెందాడు. ఈయనభార్య వృద్దురాలి కూతురు గద్దల ఆశీర్వాదం ఈఇంటిని తనకు పుట్టింటివారు ఇచ్చినట్లుగా పేర్కొంటూ



ఇంటిని స్వాధీనం చేసుకునేందుకు ఇటీవలి యత్నించింది. అయితే రికార్డుల ప్రకారం యాజమాన్యహక్కులను కలిగి కోడలుభూషనమ్మ దీనిని అడ్డుకోవడంతో ఈవివాదం కాస్తా పోలీసుల చెంతకు చేరింది. అయితే రికార్డుల ప్రకారం భూషణమ్మకే హక్కును కలిగి ఉందన్న విషయాన్ని గుర్తించిన పట్టణ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్ ఇరువర్గాలను పిలిచి కౌన్సిలింగ్ చేసి, వివాదాన్ని కోర్టులో తేల్చుకోవాలని సూచించడంతో వివాదం సద్దుమనిగింది. అయితే వృద్దురాలు అనారోగ్యానికి గురికావడంతో ఆర్థికప రిస్థితుల నేపధ్యంలో అప్పులు చేసిన భూషణమ్మ ఈఇంటిని అమ్మి మెరుగైన వైద్యం చేయించేందుకు సిద్దపడింది. ఈక్రమంలో శిధిలావస్థకు చేరిన ఇంటిని తొలగించి అమ్మేందుకు సిద్దమైంది. ఈఅంశంపై రాజకీయనాయకులు ఇరువర్గాలకు అనుకూలంగా వ్యవహరించడం, వివాదం కాస్తా పెద్దదిగా మారడంపై మరో మారు పోలీసులకు కూతురు ఫిర్యాదుచేసింది.

# 2013 పునరావాస చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

**-ఆర్డీవోకు అశోక్‌నగర్ కొత్త కాలనీ గోదావరి ముంపు బాధితుల వినతి**

**-బాధితుల అంగీకారం లేకుండా బలవంతంగా ఖాళీ చేస్తే సహించేది లేదు: సిపిఎం**

భద్రాచలం ప్రభాతవార్త:

అశోక్‌నగర్ కొత్త కాలనీ కరకట్ట వద్ద పక్కా ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్న 18 కుటుంబాలకు చెందినవారు 2013 పునరావాస చట్టం ప్రకారం నష్టపరిహారం ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ వరద ముంపు బాధితులు భద్రాచలం ఆర్డిఓకి వినతిపత్రం అందివ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ జిల్లా అధికారులతో మాట్లాడతానిన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గోదావరి వరద ముంపు బాధితులు మాట్లీడుతూ.. అశోక్ నగర్, కొత్తకాలనీలోని 18 మంది కుటుంబాలకు చెందిన మేము పట్టా భూమిలో పక్కా ఇండ్లు నిర్మించుకొని గత 25 ఏళ్లుటా నివాసం ఉంటున్నామని, నేగు గోదావరి ముంపు పేరుతో ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఖాళీ చేసి ప్రభుత్వమిచ్చే గృహాలకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారని, ఇది సరైనది కాదని వారు అన్నారు. మాకు 2013 పునరావాస చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సొంత స్థలాలలో పక్కా ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్న మమ్ములను బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే మాకు చావే శరణ్యమని తమ ఆవేదనను వెల్లుబుచ్చారు.

-బాధితుల అంగీకారం లేకుండా బలవంతంగా ఖాళీ చేయాలని చూస్తే సహించేది లేదు: సిపిఎం



అశోక్ నగర్ కొత్తకాలనీకి చెందిన వరద బాధితులు 18 కుటుంబాలు వారు వారి సొంత స్థలాలలో పక్కా ఇండ్ల నిర్మించుకొని గత 25 ఏళ్లుగా జీవనం సాగిస్తున్న వారిని గోదావరి ముంపు పేరుతో ఖాళీ చేసి ప్రభుత్వ గృహాలకు వెళ్లాలని ఆదేశించడం సరైనది కాదని, పోలవరం బ్యాక్ వాటర్‌తో ముంపుకు గురవుతున్నందున 2013 పునరావాస చట్టం ప్రకారం పోలవరం ప్యాకేజీని ముంపు బాధితులకు వర్తింపజేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు.

బాధితుల అంగీకారం లేకుండా తరలించాలని ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు ప్రత్యామ్నాయంగా గోదావరి కరకట్టను పటిష్ట పరచాలని, కరకట్ట ఎత్తు పెంచి ఇరువైపులా పొడిగించాలని, కరకట్ట స్లూయిజులు లీక్ కాకుండా మరమ్మత్తులు చేయించాలని, సమర్ధవంతమైన పెద్ద మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడేందుకు చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్వి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, శాఖ కార్యదర్శి డి.సతీష్, ముంపు బాధితులు గోవర్ధన ఝాన్సీ, ఎర్రంశెట్టి పూర్ణ, సెట్టిగారి సరోజినీ, ఏ.శ్రీదేవి, లంబు రమణ, కర్నాటి సత్యవతి, కందుల జ్యోతి, ఉమ్మారెడ్డి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే పెన్షనర్ల ధర్నాను జయప్రదం చేయండి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో మంగళవారం బందు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు చల్ల గుళ్ల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఆల్ పెన్షనర్స్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు 2వ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 20న ఉదయం 10 గంటలకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి మెమొరాండం సమర్పిస్తామని, కావున ఉదయం 10 గంటలకే పాత ఎల్ఐసీ ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ డివిజన్ కార్యాలయంకు చేరుకోవాలని జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వీ ప్రసాద్, డి.కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ సమావేశంలో వై.మంగయ్య, పంపన సత్యనారాయణ,



సుబ్బయ్య చౌదరి, అక్కయ్య, టి.శివప్రసాద్, రాంబాబు, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, కిషన్ రావు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు పొదెం వీరయ్యపై స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని, 2019 శాసనసభ ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసి భద్రాచలం పట్టణ ప్రజలకు నన్ను గెలిపిస్తే భద్రాచలాన్ని సుందర వనంగా, డ్రైనేజీలు, సీసీ రోడ్డు, చెత్త పోయడానికి డప్పింగ్ యార్డ్, శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్ గాని, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని, తదితర హామీలిచ్చి 5 సంవత్సరాల కాలం దగ్గర పడుతున్నా వారు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా భద్రామలం పట్టణ ప్రజలను మోసగించారని, అదేవిధంగా దళిత బంధు పథకాన్ని వారి స్వార్థం కోసం వారి అనుచరులు అమ్ముకున్నారని, అందుకు గాను ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై తగిన చర్యలు తీసుకుని పట్టణ ప్రజలకు తగు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగరాజురెడ్డిని కోరుతున్నట్లు ఆ వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ చైర్మన్ బోధబోయిన బుచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు చింతాడ చిట్టిబాబు, నాయకులు, నక్కా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల 13వ రోజు సమ్మె శిబిరాన్ని సిపిఎం పట్టణ కమిటీ ప్రారంభించింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడి వాళ్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కరోనా వారియర్స్‌గా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల కాళ్లు కడిగి నీళ్ల నెత్తిన పోసుకున్న ప్రధానమంత్రి, సన్మానం చేసి కౌగిలించుకున్న ముఖ్యమంత్రి కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ నిర్వహిస్తున్న ఈ నిరవధిక సమ్మెలో కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రామారావుపేటలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

**-ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండలంలోని రామారావుపేట ఎంపీటీసీ పరిధిలో ఉన్న నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని రామారావుపేట ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామారావుపేట గ్రామస్తులతో కలిసి మంగళవారం దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జీ.ముత్యాలరావుకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వంశీకృష్ణ మాట్లాడుతూ .. రామారావుపేట ఎంపీటీసీ పరిధిలో ఉన్న మూడు గ్రామపంచాయతీలో ఉన్న నిరుపేదలకు ఇప్పటివరకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించలేదని ఎన్నో ఎండ్లుగా నిరుపేదలు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఎక్కువ మంది నిరుపేదలు ఆదివాసీలు, దళితులు ఉన్నారని, ప్రభుత్వం వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మీ పథకంతోనైనా పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5.5లక్షలు కేటాయించాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోడి లక్ష్మి, సోడి రమణ, సోడి రాజమ్మ, కారం వెంకటమ్మ, సోడి మంగమ్మ, సోడి వరలక్ష్మి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పోలమ్మ తల్లి జాతర

**-మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత పోలమ్మతల్లి అమ్మవారి జాతరకు మంగళవారం గ్రామస్తులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పూనకాలతో ఊగుతూ నృత్యాలు చేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ భక్తులు అమ్మవార్లకు బిందెలతో మంగళాస్నానాలు చేయించారు. అనంతరం ఊరేగింపుగా గ్రామ శివారులో ఉన్న పోలమ్మతల్లి చెట్టు వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కు బడులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు గుడ్ల శ్రీనివాసరెడ్డి, గుడ్ల తాతారావు, దల్లి హరిబాబు, అచ్చి శ్రీనివాసరెడ్డి, అప్పన్న, మద్దిరాము, రాజు, పలువురు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై విమర్శలు చేయడం తగదు

**-భద్రాచలానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలనచేసుకోవాలి**

**-టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రూ.100కోట్లు ఇస్తా, రూ.1000కోట్లతో వరద ముంపు ప్రాంతాల సమస్యకై శాశ్వత పరిష్కారం చూపుతానని బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కారణంగా కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే దానికి వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు అవాక్కులు, చవాక్కులు పలుకుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని, భద్రాచలం అభివృద్ధికి రాష్ట్రంలో అధికారంలో ఉన్న మీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ ఎన్ని నిధులు కేటాయించిందో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బుడగం శ్రీనివాసరావు మాట్లాడుతూ .. భద్రాచలంలోని ప్రజల సమస్యలపై అనేక సార్లు ముఖ్యమంత్రి కేసిఆర్ వినతిపత్రాలు సమర్పించినా, అసెంబ్లీ వేదికగా అనేకసార్లు ప్రస్తావించిన స్పందన లేదని దీంతో ఓపిక నశించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. పైగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లరు అని ప్రజలను మభ్యపెడుతున్నారని, మరి స్థానికంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి భద్రాచలంలోనివి ఎన్ని సమస్యలు తీసుకుని వెళ్ళారని ప్రశ్నించారు. అయినా నిధులు సమర్పించేది మీరు .. అభివృద్ధి చేయించాల్సింది మీరు .. ముందు మీ మంత్రులకు, ఎమ్మెల్యేలకే ముఖ్యమంత్రి అపాయ్‌మెంట్ ఇవ్వరని, ఎప్పుడు ప్రగతిభవన్‌కే పరిమితం అవుతారని, గతంలో ఉన్న అనేక ముఖ్యమంత్రులు ప్రజల మధ్యకు వెళ్తారని, ఈ ముఖ్యమంత్రి మాత్రం ప్రజల మధ్యకు వచ్చిన దాఖలాలు కనిపించక చాలా రోజులైందని అన్నారు. భద్రాచలంలో కనీసం డంపింగ్‌యార్డ్ కూడా లేదని, రాష్ట్ర విభజనలో ఆంధ్రలో విలీనమైన 5 గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపాలని రాష్ట్ర గవర్నర్‌ను కలిసి అభ్యర్థించడం జరిగిందని, వామపక్షాలను ఐక్యం చేసుకుని పోరాటం చేస్తుంటే ఉన్న భద్రాచలాన్నే మూడు గ్రామపంచాయతీలుగా విడగొట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడి అని చెప్పి భద్రాచలంను అభివృద్ధి చేసుకుంటామని ప్రగల్భాలు పలికి నేడు అధికారంలోకి రాగానే వివక్షత చూపుతున్నారని మండిపడ్డారు. చివరకు పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపితే దాని మీద కూడా బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తూ అవాక్కులు, చవాక్కులు పేలుతున్నారని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రామాలయ అభివృద్ధికి, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ఎన్ని పోరాటాలకైనా, ఎన్ని ఫిర్యాదులైన చేసేందుకు తాము సిద్ధం అని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, దొడ్డిపట్ల సత్యలింగం, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేలా సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదాది ప్రదీప్, రాసమళ్ళ రాము, నిట్ట రాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పందాల సరిత, ఒంగోలు దేవకీ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం ద్వారా పేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద అనుబంధ సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీలతో కలిసి దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. ఎన్నో సంవత్సరాలుగా ఏజెన్సీలో ఆదివాసీలు తాటాకు, పూరి గుడిసెల్లో జీవిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 సంవత్సరాలు గడుస్తున్నా పేదల బతుకులు మారలేదని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మీ పథకం ద్వారా పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్సా సుశీల, కొర్సా రమాదేవి, పాయం సమ్మక్క, కొర్సా నాగమణి, కొర్సా పద్మ, జయమ్మ, మౌనిక, బాలమ్మ, సీతమ్మ, మిడియం శంకర్, ముద్దరాజు, పొడియం శంకర్ పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. చర్ల మండలం రైస్ పేట గ్రామానికి చెందిన రామచందర్‌రావు, రామతులసీ దంపతులు ఇచ్చిన పట్టుచీర, పూలమాలలతో ముత్యాలమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్‌ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలి

**-జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు వినతిపత్రం అందజేత**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలని స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్యకు జేఏసీ నాయకులు యం.బీ.నర్సా రెడ్డి, అకోజు సునీల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ముందుగా వీరంతా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సమ్మె శిభిరం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు ధర్నా చేస్తూ తరలివచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని, గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె విషయమై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులు, సీపీఐ, సీపీయం నాయకులు పాల్గొన్నారు.

## పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాచలం శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. పొంగులేటి శ్రీనివాస్‌కి కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా బాధ్యతలు నియమించిన సందర్భంగా హైదరా బాద్ జూబ్లీహిల్స్‌లో తన నివాసంలో కలిసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కనితి కృష్ణ, పినపాక నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, కాటం వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో మాయమైపోతున్న ద్విచక్రవాహనాలు

**-ఖాకీలకు టాస్కనిస్తున్న పాతనేరస్తులు**

**-గంటల్లో హద్దులు దాటుతున్న వాహనాలు**

**-నేరాల అదుపును మరిచిన ఖాకీలు**

మధిర,జూలై18(ప్రభాతవార్త)

ఇంటిముందు దుకాణాల ముందు పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలు వనిచూసుకుని తిరిగివచ్చేలోగా కనిపించకుండా పోతున్నాయి. రాత్రిళ్లు ఇంటి ఆవరణల్లో ఉంచిన మోటారుసైకిళ్ళు తెల్లవారేసరికి వాటి జాడే లేని పరిస్థితి... అడపాదడపా చిల్లర దొంగతనాలు సదామామూలుగానే కొనసాగుతున్నాయి... ఫిర్యాదులు చేస్తున్నాము వాటిపై విచారణే లేకుండా పోయిందంటూ బాధితులు గగ్గోలు పెడుతున్న పరిస్థితి... లా అండ్ ఆర్డర్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్న మధిర సర్కిల్ పరిధిలో కొద్దిరోజులుగా నెలకొంటున్న పరిస్థితులు విస్మయానికి గురిచేస్తున్నాయి...

మధిర సర్కిల్ అంతరాష్ట్ర సరిహద్దుతో కూడి ఉండడం నిత్యం వాహనాల రాకపోకలు ప్రజలు ఈప్రాంతాల మీదుగా ప్రయాణాలు చేస్తుండడం జరుగుతుంది. అలాగే మధిర సర్కిల్ మీదుగానే సౌత్‌సెంట్రల్ రైల్వే కారిడార్ ఉండడం ఈప్రాంతంలో నేరగాళ్ళ పనిని సులువు చేసే విధంగా పరిస్థితులు అనుకూలంగా మారడంతో పోలీస్‌శాఖ నిత్యం పర్యవేక్షణ కొనసాగిస్తున్నా చోరీలు జరుగుతుండడం పరిపాటిగా మారింది. గత కొంతకాలంగా మధిర ప్రాంతాలలో అసాంఘీకకార్యకలాపాలు, దొంగతనాలు, నిషేధికమాదకద్రవ్యాల వినియోగం గుట్టుచప్పుడు కానట్లుగా కనిపించకపోకపోయినా బహిరంగంగానే జరుగుతుండడం కనిపిస్తున్న పరిస్థితి.

ద్విచక్రవాహనాలపై కన్ను : స్తబ్ధతగా ఉండే మధిర ప్రాంతంలో పాతనేరస్తుల జాడ పక్కన పెడితే అంతరాష్ట్ర ప్రాంతాల నుండి వచ్చి కళ్ళముందు పార్కోచేసిన ద్విచక్రవాహనాలు క్షణాల్లో మాయమవుతున్న పరిస్థితి. అలాగే ఇంటి ఆవరణల్లో రాత్రి వేళల్లో తాళాలు వేసి ఉంచిన ద్విచక్రవాహనాలు కూడా తెల్లవారే సరికి కనిపించకుండా పోతుండడం గడిచిన పది రోజుల వ్యవధిలో 5 ద్విచక్రవాహనాలు చోరీకి గురికావడం నేరస్తుల భయంలేని పరిస్థితులకు అద్దంపట్టేదిగా ఉందని చెప్పవచ్చు. అలాగే ఎంత తెలివిగా వాహనాలను చోరీ చేస్తున్నారో అంతే చాకచక్యంగా నిమిషాల వ్యవధిలో పట్టణాన్ని, గంట వ్యవధిలో రాష్ట్ర సరిహద్దులనే దాటిపోతుండడం గుర్తించాల్సిన అంశం. దీనికి తోడు చోరీకి గురికాబడిన వాహనాల యజమానుల ఇండ్లు కూడా వీరికి సహకరించేదిగా ఉండడం, సులువుగా 'సిసి కెమెరాల' నిఘా నీడనుండి తప్పించుకునేదిగా ఉంటుండడం 'పోలీసులకు' టాస్కను ఇస్తూ నేరాలు పాల్పడుతున్నట్లుగా పరిస్థితి మారిందనడంలో సందేహాం లేకుండా పోయింది. బాధితులు ఫిర్యాదు చేసిన సందర్భంగా సిసికెమెరాల ద్వారా చోరీకి గురైన వాహనాలు ఎటువైపుగా వెళ్ళాయన్న అంశంతో పాటు నేరస్తున్ని గుర్తించేందుకు దోహదపడాల్సిన సిసికెమెరాలు పట్టణంలో అనేక ప్రాంతాల్లో పనిచేయకపోవడం నేరస్తులకు కలిసివచ్చే అంశంగా మారిందని చెప్పవచ్చు.

ఇదిలా ఉండగా, సర్కిల్ పరిధిలో జరుగుతున్న ద్విచక్రవాహనాల దొంగతనాలకు, ఇతర చోరీలకు సంబంధించి గతంలో సబ్‌డివిజన్ పరిధితో పాటు ఆంధ్రప్రాంత సరిహద్దు సర్కిల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న 'పాత నేరస్తుల'పై జాడలపై దృష్టిసారించి ప్రత్యేకంగా నిఘాను సమాచారాన్ని సేకరించే యంత్రాంగం ప్రస్తుతం పోలీస్‌స్టేషన్లలో కనిపించని పరిస్థితి ఉంది. నేరస్తున్ని పట్టుకోవాలన్న ఆలోచనలతో కూడిన విధులను అధికారులు ఆదేశిస్తున్నా, ఆచరించి ఆదిశగా అడుగులు వేసేందుకు 'పోలీసింగ్' స్థానంలో 'ఫ్రెండ్లీ' వచ్చిచేరడంతో కష్టపడి నేరస్తున్ని పట్టుకున్నా వాడిపై చర్యలు తీసుకునేందుకు 'లాఠీ' కనుమరుగుకావడం, పోలీస్‌స్టేషన్లు కౌన్సిలింగ్ సెంటర్‌లుగా మారడంతో అడపాదడపానైనా ఉద్యోగం చేయాలన్న ఆలోచనలకు కానిస్టేబుల్‌లు తిలోదకాలు ఇవ్వడం పోలీస్‌శాఖలో నెలకొన్న పరిస్థితికి అద్దంపడుతోందనడంలో అతిశయోక్తిలేదు. ఇప్పటికైనా మధిర పట్టణపరిధిలో సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న చోరీలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేసి నేరస్తులు, రికవరీలపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.




## బాలికల పాఠశాలలో చోరీ



మధిర,జూలై18(ప్రభాతవార్త)

మధిర పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కు అనుసంధానంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగులగొట్టి బీరువాలో ఉంచిన ఆటవస్తువులను కొంత నగదును అపహరించుకుపోయినట్లు హెచ్ఎం యరమల కోటిరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన సమయంలో తలుపులు తెరిచి,బీరువాను తెరిచి దానిలోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడాన్ని గుర్తించినట్లు హెచ్ఎం తెలిపారు. ఈవిషయాన్ని ఎస్ఎంసి ఛైర్మన్ కనకపూడి ప్రకాశరావుకు తెలిపి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు హెచ్ఎం తెలిపారు.

## ఘనంగా బంజారాల సీతలభవానీల పండుగ



మధిర,జూలై18(ప్రభాతవార్త)

బంజారాలు వారి సాంప్రదాయాలు ఆచారాల మేరకు ప్రతి ఆషాడంలో నిర్వహించే సీతలభవానీల పండుగను మంగళవారం మండలంలోని వంగవీడు,వెంకటాపురం,మధిర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాలలోని పొలిమేరల్లో సీతలభవానీలను ప్రతిష్టించి మగవారు నంగారా వాయిద్యాలను వాయిస్తూ బోనాలతో ఆడుతూపాడుతూ ఘనంగా జరుపుకున్నారు. ఇలా చేయడం వలన ప్రకృతిని దైవంగా భావించే వీరికి మంచిజరుగుతుందని విశ్వాసం. గ్రామాలలోని బంజారా కుటుంబాలు అందరూ ఈకార్యక్రమంలో పాల్గొవడం కనిపించింది. ఆది నుండి వ్యవసాయాన్ని ప్రకృతిని నమ్ముకుని జీవనం సాగిస్తూ వస్తున్న బంజారాల ఆదిగురువు సంత్ సేవాలాల్ మహరాజ్ ఈ తెగలను ఐక్యం చేస్తూ ప్రతిప్రాంతంలో సంచరించి తిరిగి సమాజంలో వీరికి గుర్తింపు లభించేలా కృషిచేసారు.

# వాడివేడిగా మండల పరిషత్ సమావేశం

**-వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులను నిలదీసిన సర్పంచ్ సుబ్బారావు**

బోనకల్ ప్రభాతవార్త:

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా మంగళవారం జరిగింది. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకొచ్చిన పరిష్కారం అవడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు ఇటీవల అకాల వర్షాల వల్ల మొక్కజొన్న దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సాయం జాబితాలో తన పేరు ఎలా వచ్చిందని వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబును నిలదీశారు. నేను గత 20 రోజులు క్రితం ఒక ప్రజా ప్రతినిధిగా వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ నువ్వు ఇంతవరకు వివరణ ఇవ్వకపోవడం దారుణం అన్నారు. వాట్సాప్ గ్రూపులో గ్రామానికి చెందిన కొందరు సర్పంచ్ వ్యవసాయ శాఖ అధికారులు కుమ్మక్కై పరిహారం సొమ్మును కాజేసారని ప్రచారం చేశారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వకపోతే త్వరలో వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. సర్వసభ్య సమావేశానికి ఎస్ఐ రాకపోవడంపై సర్పంచ్ సుబ్బారావు, ఎంపీడీఓను ప్రశ్నించగా వెంటనే ఎంపీడీఓ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయగా ఏఎస్ఐ నాగరాజు సర్వసభ్య సమావేశానికి హాజరయ్యాడు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్ఐ ప్రజా ప్రతినిధులను గౌరవించడం లేదన్నారు. పిటిషన్ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా కనీసం రసీదు కూడా ఇవ్వలేదు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ మండలంలో లేదా అని ఆయన ప్రశ్నించారు. మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు గ్రామంలో కరెంటు సమస్య ఉందని, చేసిన పనులకు బిల్లులు రావడంలేదని అధికారులకు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మోదుగు సుధీర్‌బాబు, బోడెపుడి వేణు మాధవ్, ఆర్ఐ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల తీరుతో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

ముస్తాబాద్, ప్రభాతవార్త.

పోతుగల్ పిహెచ్‌సిలో చేపట్టిన నూతన భవన నిర్మాణ పనులు నాణ్యతా లోపంతో జరుగుతున్నా మండల, జిల్లా స్థాయి అధికారులు చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజలు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. పోతుగల్ వాసి పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మండల కేంద్రానికి కూతవేటు దూరంలో పనులు జరుగుతున్నా అధికారులు దృష్టి పెట్టకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ముస్తాబాద్ వాసి ఒరుగంటి తిరుపతి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేయడంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేసే వరకు అధికారులు ఏం చేస్తున్నారని, ఇక్కడ జరిగే పనులు వారికి అగుపించడం లేదన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఇంటింటి ప్రచారం

నడిగూడెం, జూలై 16 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంపై నడిగూడెంలో వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. రైతుల ఇళ్లకు వెళ్లి ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను తెలియజేశారు. వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు వచ్చినందున పెట్టుబడులు పెరగడంతో రైతులు అప్పులపాలవుతు న్నారన్నారు. గత ఆరు దశాబ్దాలుగా రసాయన వ్యవసాయంతో భూసారం దెబ్బతిని అనేక మంది రోగాల పాలవుతున్నారన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఇళ్లలో పెరటి తోటలు పెంచుకో వాలన్నారు. భూసారం పెంచే ఎరుకు జీవామృత ఉపయోగం, చీడపీడల నివారణకై కాషాయాల ద్రావణాల తయారీపై అవగాహన కల్పించారు.

## సమాజ సేవ, విద్యాభివృద్దే లక్ష్యం

కోదాడ రూరల్ ప్రభాతవార్త

సమాజ సేవ, విద్యాభివృద్దే లక్ష్యంగా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సేవలందిస్తుందని అసోసియేషన అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ స్పష్టం చేశారు. స్థానిక గుడుగుంట్ల అప్పయ్య సుబ్బమ్మ ఫంక్షన్ హాల్లో అసోసియేషన్ 18వ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల చెన్నకేశవరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్య పేద విద్యార్థులకు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని అందుకు తమ సహకారం అనిన విధాలుగా ఉంటుందని తెలిపారు.




# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ వాల్‌పోస్టర్ గోడపత్రికను అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 104హెల్త్ సబ్‌సెంటర్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, వొకేషనల్ కాలేజీలలో చదువుతున్న సుమారు 1,13,142మంది విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఉచితంగా పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఈ



మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. నులిపురుగుల నివారణ కోసం గ్రామస్థాయిలో పూర్తిప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని అందుకోసం స్త్రీ శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల యాజమాన్యాలు తదితర సంస్థలు సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. ఈనెల 20వ తేదీన మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆరోజు అందని వారికి మరో దఫా 27, జూలై 2023రోజున కూడా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ రవీందర్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ అశోక్‌కుమార్, సిహెచ్.జైపాల్‌రెడ్డి, రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏకె మన్సూరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

ములకలపల్లి, జూలై 18 ప్రభాతవార్త :



పంచాయతీ కార్మికుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన సందర్భంగా ములకలపల్లి పోలీసులు సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, పంచాయతీ జేఏసీ మండల అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావులను తెల్లవారుజామున నాలుగు గంటలకు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో కార్మిక ఉద్యమాలు ఆపలేరని, ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మల్టీపర్పస్ విధానం తీసుకువచ్చి పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని అన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల ప్రతినిధి బృందంతో తక్షణమే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సాయిరత్న, సత్యనారాయణ, చిక్కల శ్రీను, కొక్కరగడ్డ సతీష్, మహేష్, వగ్గెల దారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు నిరసనగా జిల్లా సదస్సును జయప్రదం చేయండి

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 18 - ప్రభాతవార్త:




కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు నిరసనగా ఆగస్టు 8,9 తేదీల్లో జరగబోయే మహాపడావ్‌కి సన్నాహకంగా ఈ నెల 26వ తేదీన జరిగే జిల్లా సదస్సు నుజయప్రదం చేయాలని జిల్లా కేంద్ర కార్మిక సంఘాల సమావేశం నిర్ణయించింది. గత తొమ్మిది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఒక పక్క కార్పొరేట్ వర్గాలకు అనుకూల విధానాలు అమలు చేసూనతనే మరోపక్క ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాడే ప్రజల మధ్య ఐక్యత విచ్ఛిన్నం చేసే మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని, ఈ విధానాలకు నిరసనగా జాతీయోద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తిగా ఆగస్టు 8,9 తేదీల్లో అఖిలభారత కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మహాపడావ్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్, జలీల్, కాలం నాగభూషణం, ఎల్. విశ్వనాథం, ప్రసాద్, మల్లికార్జున్‌రావు, రాసుద్దీన్, గోపాల్‌రావులు పాల్గొన్నారు.

## రైతు సమన్వయ సమితి మండల ఇన్‌చార్జి కోఆర్డినేటర్‌గా తోట వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 18 ప్రభాతవార్త :

రైతు సమన్వయ సమితి స్టేషన్‌ఘన్‌పూర్ మండల ఇన్‌చార్జి కోఆర్డినేటర్‌గా రంగరాయ గూడెం గ్రామానికిచెందిన తోట వెంకన్నను ఎమ్మెల్యే రాజయ్య నియమించారు. ఈసందర్భంగా మంగళవారం వెంకన్న మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు అందాల్సిన సంక్షేమ పథకాలు వారికి అందేలా తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

## వార్త ఎఫెక్ట్

### -అడవి బిడ్డలకు ఆరోగ్య సేవలెన్నడో కథనానికి స్పందన

### -కదిలిన వైద్యశాఖ యంత్రాంగం

ఆళ్లపల్లి, ప్రభాతవార్త :




జూలై 11వ తేదీన మంగళవారం వార్త పత్రికలో "అడవి బిడ్డలకు ఆరోగ్య సేవలెన్నడో" అనే శీర్షికన వెలువడిన కథనానికి వైద్యశాఖ యంత్రాంగం స్పందించింది. సరిగ్గా వారంలోనే డిఎం అండ్ హెచ్‌వో డా. శిరీష, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో సుకృత ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించి మెడికల్ హాల్‌ను రిజిష్టర్‌ను పరిశీలించారు. వానాకాలకం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని, కావున గ్రామాలలో మెడికల్ క్యాంలు ఏర్పాటు చేయాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఆర్ఎంపీలకు వైద్యాధికారి డా.రేవంత్‌తో అవగాహన కల్పించి ఫస్ట్ ఎయిడ్ చికిత్సను మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఎంపీల వద్దకు వద్దకు వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ కేసులు ప్రభుత్వ వైద్యశాలకు పంపించే విధంగా ఏర్పాటు చేయాలని, లేనియెడల వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చినటువంటి పేషెంట్ల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకున్నారు. అనంతరం మర్కోడు సబ్ సెంటర్‌ను పరిశీలించి సబ్ సెంటర్ కింద ఉన్న గ్రామాలలో ఆశ వర్కర్లతో ప్రజలకు అవగాహన కల్పించి పల్లె దవాఖానాలోనే మలేరియా, టైఫాయిడ్‌స్టులు ఉన్నాయని, ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న మందులు సబ్ సెంటర్‌లో కూడా ఉంటాయని వారికి అవగాహన కల్పించి సబ్ సెంటర్‌కు వచ్చే విధంగా చేయాలని, చుట్టూ గ్రామాలలో మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు ఏమైనా ఉంటే అక్కడ దోమల మందు పిచికారి చేపిచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

### -పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి రేసు ఎల్లయ్య

ఆళ్లపల్లి ప్రభాతవార్త:



పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు మంగళవారం సిపిఐ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల వారికి మద్దతుగా ఉండి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని, మీరు పోరాడండి మేము మీకు అండగా ఉంటాం అని వారికి మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జ పగడయ్య, పంచాయతీ సిబ్బంది ప్రభుదాస్, ముసలయ్య, చంద్రబాబు, ప్రమీల కుమారి, భూషణం, సమ్మయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకుటుంబానికి ఎల్ఓసీ అందజేత

బచ్చన్నపేట, జూలై 18 ప్రభాతవార్త :

మండలంలోని దబ్బగుంట పల్లి గ్రామానికిచెందిన లింగాల బాల్‌రెడ్డి సతీమణి బుచ్చమ్మకు బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ వెంటనే స్పందించి రూ.2.50లక్షలు మంజూరు చేయించి ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని బాధితురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్గ సిద్దిరాములు, వేముల లక్ష్మణ్‌గౌడ్, కందుల జనార్దన్, పాలకొల్లు పరమేశ్వర్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు తాటికొండ రామాంజనేయులు, వేముల సంపత్, సోమయ్య, మల్లయ్య, నర్సయ్య, సత్తయ్య, రాజిరెడ్డి, యాదగిరి, ఉదయ్, వేణు, అజయ్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లుతున్న ఆర్డీవో కృష్ణవేణికి ఘనంగా సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 18 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్డీవో కృష్ణవేణి నర్సంపేటకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆర్డీవో కార్యాలయం, అలాగే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ ఘన్‌పూర్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఆర్డీవోకు పూలబొకే అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందచేశారు. తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, దేవాసింగ్, పాల్‌సింగ్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఆర్డీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీని బొందపెట్టడం ఖాయం

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 18 ప్రభాతవార్త :

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టడం ఖాయమని వరంగల్ జిల్లా పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలిపాక సతీష్ అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో సతీష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీని బొందపెడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులను రాళ్లతో కొట్టండి అని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజకీయ బిక్షపెడితేనే రాజయ్య ఎమ్మెల్యే అయ్యారని, కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఇవ్వకపోతే బీఆర్ఎస్ పార్టీ ఎక్కడిదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజయ్యను నియోజకవర్గ ప్రజలు రాళ్లతో కొట్టే రోజులు దగ్గరపడ్డాయని ఎద్దేవా చేశారు. రైతులకు 24గంటల త్రీ ఫేజ్ కరెంటు ఇస్తున్నారా ఏ సబ్‌స్టేషన్ వెళ్లి అడిగినా తెలుస్తుందని, ఇవ్వనట్లయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా.. బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. దూదిపాల నరేందర్‌రెడ్డి, పోలెపల్లి సంపత్‌రెడ్డి, బీసీసెల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ నేతలను చర్చలకు పిలవాలి

పాలకుర్తి, జూలై 18 ప్రభాతవార్త :

జీపీ ఉద్యోగుల సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ నేతలను ప్రభుత్వం చర్చకు పిలవాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని మండలాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాలకుర్తి చౌరస్తా నుంచి మంత్రిగారి క్యాంపు ఆఫీసు వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లారు. మంత్రికి ఇచ్చే వినతిపత్రాన్ని మంత్రి క్యాంపు ప్రధాన గేటుకు జేఏసీ నేతలతో పాటు జీపీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు విధుల నిర్వహణలో పదవికి వన్నె తేవాలి: కొత్వాల



పాల్వంచ, జూలై 18 - ప్రభాతవార్త: తమ విధుల నిర్వహణలో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సహకార బ్యాంకు మేనేజర్ సోమందుల వసుమతి బూర్గంపాడు సొసైటీ బ్యాంకుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం సహకార బ్యాంకులో ఆమెకు వీడ్కోలు సన్మానం చేశారు. ప్రతీ ఉద్యోగి విధులు నిర్వహణలో ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందిస్తున్నప్పుడే సార్ధకత పొందుతారన్నారు. ఉద్యోగులు తమ పదవీ కాలంలో సత్ప్రవర్తనతో విధులు నిర్వహించాలని అన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, బ్యాంకు సూపర్‌వైజర్ వనమా సురేష్, సొసైటీ డైరెక్టర్ బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, యర్రంశెట్టి మధుసూధన్‌రావు, బానోత్ కిషన్, సీఈవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఓపెన్ పీజీ చేసిన అంతర్గత ఉద్యోగులను ఎక్స్‌టర్నల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల్లో అనుమతించాలి

కొత్తగూడెం, జూలై 18 - ప్రభాతవార్త:



దూర విద్యా విధానం ద్వారా పీజీ చేసిన అంతర్గత ఉద్యోగులను ఎక్స్‌టర్నల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల్లో అనుమతించాలని జీఎం పర్సనల్ కే.బసవయ్యను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డిలు వినతి పత్రాన్ని అందించారు. సంక్షేమాధికారి ఎక్స్‌టర్నల్ నియామకాల్లో విద్యార్హతగా రెగ్యులర్ పీజీ అడుగుతున్నారని, కానీ సింగరేణిలో పనిచేసే ఉద్యోగులందరూ ఓపెన్ విధానం ద్వారా పీజీ చేశారని, వారందరికీ అవకాశం కల్పించాలని కోరారు. ఎలాగైతే ఎక్స్‌టర్నల్ జూనియర్ అసిస్టెంట్ నియామకాల్లో ఇంటర్నల్ అభ్యర్థులను వయస్సుతో నిమిత్తం లేకుండా మార్కుల పర్సంటేజ్‌తో నిమిత్తం లేకుండా దూర విద్యావిధానం ద్వారా డిగ్రీ చదువుకున్న వారిని అనుమతించినట్లే సంక్షేమ అదికారి ఎక్స్‌టర్నల్ నియామకాల్లో కూడా దూర విద్యా విధానం ద్వారా పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన అంతర్గత ఉద్యోగులను వయస్సుతో నిమిత్తం లేకుండా అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుద్దాల నర్సింగం, రాంసింగ్, రాజ్ తిలక్, సుధాకర్, రాజేష్, నరేష్, ఈశ్వర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్టు లెక్చరర్లను వెంటనే రెన్యువల్ చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 18 - ప్రభాతవార్త: గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్టు లెక్చరర్లను వెంటనే ఈ ఏడాది కూడా రెన్యువల్ చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అంకిత భావంతో పనిచేస్తున్న గెస్టు లెక్చరర్లను ఈ ఏడాది కూడా వెంటనే రెన్యువల్ చేయాలని, వ్యక్తిగత ప్రతిష్టలకు పోకుండా ఒక వ్యక్తి మీద కోపంతో గెస్టు లెక్చరర్ల జీవితాలతో ఆడుకోవద్దని, ఇంటర్ విద్య వ్యవస్థను నాశనం చేయొద్దని బోర్డాఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ నవీన్ మిట్టల్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 18 - ప్రభాతవార్త:



గత 13 రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి వై.శ్రీనివాస్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో సాగుతున్న నిరవదిక నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా పారిశుధ్య కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎఫ్‌బీవో కుటుంబానికి రూ.3.50 లక్షలు ఆర్థిక సాయం

కొత్తగూడెం, జూలై 18 - ప్రభాతవార్త:



ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని నిరూపించిన అటవీ శాఖ ఉద్యోగులు... 20 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిన్నెరసాని డివిజన్ ఎఫ్‌బీవో బోడ మోతిలాల్ కుటుంబానికి అండగా ఉండాలని వాట్సాప్ వేదికగా అటవీశాఖ ఉద్యోగులు ఫండింగ్ నిర్వహించారు. ఉద్యోగులు అందరూ కలిసి వసూలు చేసిన రూ.3.50 లక్షల నగదును ఉన్నతాధికారులు సీసీఎఫ్ బీమా నాయక్,డీఎఫ్‌వో లక్ష్మణ్ రంజిత్‌నాయక్, డీఎఫ్‌వో కృష్ణ గౌడ్, ఎఫ్‌డీవో దామోదర్‌రెడ్డిల చేతుల మీదుగా మృతుడి భార్య, కుమార్తెలకు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గోవిందు, నరేష్, సురేష్, రాంసింగ్, యర్రయ్య, హాతీరాం, భాగ్య, కాంతారావు, మురళి, లక్ష్మణ్, హరిలాల్, శోభన్, రేంజ్ అధికారుల సంఘం నాయకలు శ్రీనివాసరావు, ముక్తార్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన కార్మికులు

ములకలపల్లి, జూలై 18 ప్రభాతవార్త : ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మంగళవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఇంటిని ముట్టడించి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్న పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, హెల్త్ బీమా రూ.10లక్షలు ఇవ్వాలని, కార్మికులకు ప్రభుత్వ అకౌంట్ నుంచి జీతాలు పడాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యకమ్రంలో జేఏసీ నాయకులు ఆవులూరి రాంబాబు, బైటి అశోక్, చిక్కుల శ్రీను, సాయిరత్న, కొక్కెరగడ్డ సతీష్, గద్దల మహేష్, చిటికె రామకృష్ణ, బొబ్బిలి బాబూరావు, మరీదురాము, సురేష్, పంచాయతీ కార్మికులు అందరూ పాల్గొన్నారు.




## ముర్రుపాలే ముఖ్యం... డబ్బాపాలు వద్దు

### - డాక్టర్ అరకల భాస్కర్‌రావు

చంద్రుగొండ, జూలై 18 - ప్రభాతవార్త:




అప్పుడే పుట్టిన బిడ్డలకు ముర్రుపాలే ముఖ్యం అని... డబ్బాపాలు వద్దని ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అరకల భాస్కర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రగొండలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం, మాతాశిశు సంక్షణ శిబిరం క్యాంపును మంగళవారం నిర్వహించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్లలోపు వయస్సు ఉన్న పిల్లల సంరక్షణ, గర్బిణీ, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ, డాక్టర్ పోసాని సరోజిని, రోటరీ క్లబ్ సెక్రటరీ సుజాత, స్కూల్ హెచ్‌ఎం ఆనంద్‌కుమార్, కొత్తగూడెం రిటైర్డ్ ఎంఈవో వెంకటరామయ్య, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్బిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## రామాలయంలో కోటి విష్ణు సహస్రనామ పారాయణం

పాల్వంచ, జూలై 18 - ప్రభాతవార్త:



ఈ ఏడాది అధిక శ్రావణమాసం సందర్భంగా శ్రీఆంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో కోటి విష్ణు సహస్రపారాయణం కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభించారు. వచ్చే నెల 16వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రతీ రోజు పాల్వంచ శాస్త్రీ రోడ్‌లో ఉన్న దశావతారములు గల శ్రీ సీతారామాలయ భజన మందిరంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు, మరలా సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జరుగుతుందని ఆలయ ఈవో రజనీకుమారి తెలిపారు. ఆలయ మాజీ ధర్మకర్త చలువాది ప్రకాష్, వేద పండితులు శ్రీనివాసాచార్యులు, భాస్కర దాస్ చార్యులు, డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ, ఆలయ సిబ్బంది కాశీ, శివ, నర్సమ్మ పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు

**- ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు**

చండ్రుగొండ, జూలై 18 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. చండ్రుగొండలో మంగళవారం భారస మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తున్న సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటికే రెండు పామాయిల్ కర్మాగారాలు ఉండగా మరో కర్మాగారం రూ.150 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేసినత ప్రజలు సహించరని, వారికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పది వేల మంది రైతులకు 50 వేల ఎకరాల పోడుభూమి పట్టాలు పంపిణీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది కాదా అని ఆయన అన్నారు. పోడు పట్టాలు ఇచ్చిన భూములన్నింటికీ ఉచిత విదునయత్ ఇచ్చి వారి భూముల్లో పంటలు పండేలా చర్యలు తీసుకున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. ప్రతీ ఆడపడుచుకు అన్నలా నిలబడి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందిసునతన్న సీఎం కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ నేతలను ఆయన హెచ్చరించారు. సీఎం కేసీఆర్ రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.





## చండ్రుగొండలో మురుగుకాలువ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే

చండ్రుగొండ, జూలై 18 - ప్రభాతవార్త:

చండ్రుగొండ నుంచి జూలూరుపాడు వెళ్లే రహదారికి ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరైనట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు అన్నారు. చండ్రుగొండలోని రైతువేదికలో మంగళవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న మురుగు కాలువ సమస్యను తొలగించినట్లు ఆయన చెప్పారు. ప్రధాన సెంటర్ నుంచి లంకలవాగు ముత్యాలమ్మగుడి వరకు మురుగుకాలువ నిర్మిస్తారని దీంతో చండ్రుగొండ ప్రజల సమస్య పరిష్కారం లభించినట్లవుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కేవలం చండ్రుగొండ మండలానికి రూ.10 కోట్ల వరకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశానన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈసమావేశంలో 61 మందికి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి, భారస మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ మెంబర్ రసూల్, సర్పంచ్ కుమారి, వెంకటేశ్వర్లు, రణ్యా, ఎంపీటీసీలు రాంజీ, లంకా విజయలక్ష్మీ, గుంపెన సహకార సంఘం ఉపాధ్యక్షుడు వెంకట నారాయణ, భారస మండల నాయకులు భూపతి రమేష్, మేడా మోహన్‌రావు, ఉన్నం నాగరాజులు పాల్గొన్నారు.

# సీతంపేట బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు..?

**- నత్తనడకన సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

సుజాతనగర్, జూలై 18 - ప్రభాతవార్త:

సుజాతనగర్ మండల కేంద్రం నుంచి సీతంపేట బంజర తదితర గ్రామాలకు వెళ్లేందుకు ఆరు కోట్ల వ్యయంతో నిర్మాణం తలపెట్టిన సీతంపేట బ్రిడ్జి నత్తనడకన సాగుతుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సీతంపేట వద్ద జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. గతంలో ఉన్న బ్రిడ్జి వర్షాల ధాటికి కుప్పకూలిపోయిందని, ఆ బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.6 కోట్లకు పైగా వ్యయంతో 2021లో పనులు ప్రారంభించారని, నిధులు కేటాయించి సంబంధిత అధికారులు చేతులు దులుపుకోవడంతో పనులు జరగడం లేదని ఆరోపించారు. గతంలో ఉన్న సీతంపేట బ్రిడ్జి కృంగిపోయిందని, కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు దాటినా ఇంకా బ్రిడ్జి కట్టడం పూర్తికాకపోవడంతో సుజాతనగర్ మండల నుంచి బ్రిడ్జి మీదుగా వెళ్లాల్సిన సీతంపేట బంజర, చుట్టుపక్కల నరగామాల వారు నానా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ఏ మాత్రం పర్యవేక్షణ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణం కోసం పనులు కేటాయించి సంవత్సరం దాటుతున్నప్పటికీ పనులు జరగడం లేదని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పనులు సక్రమంగా, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, గుండేటి ఆదినారాయణ, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్‌కుమార్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.



## అక్రమంగా ప్లాంటేషన్ నరికివేత... 9 మందిపై కేసు నమోదు

చండ్రుగొండ, జూలై 18 - ప్రభాతవార్త:



చండ్రుగొండ మండలం రామవరం రేంజ్ తిప్పనపల్లి బీట్ కంపార్ట్‌మెంట్ 13లో తిప్పనపల్లి తండాకు చెందిన గిరిజనులు అక్రమంగా ప్లాంటేషన్‌లోని మొక్కలు నరికి వేసినట్లు గురువారం రామవరం రేంజర్ ఉమ చెప్పారు. వారంలోనే రెండు సార్లు ప్లాంటేషన్ నరికివేశారని తెలిపారు. గిరిజనులు సుమారు 40 మందికి పైగా ప్లాంటేషన్‌లో చొరబడి పది హెక్టార్ల మేరకు మొక్కలు నరికి నష్టపరిచారని అన్నారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చిందని, ఇప్పుడు ప్లాంటేషన్ నరికివేస్తే పట్టాలు రావని, కేసులు అవుతాయని గిరిజనులకు అవగాహన కల్పించాని వారిలో మార్పు రావడం లేదని అన్నారు. పాలనంటేషన్ నరికివేతతో రూ.10 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందన్నారు. తిప్పనపల్లి బీట్ అధికారి సుమన్ చండ్రుగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తొమ్మిది మందితో పాటు మరికొందరు ప్లాంటేషన్ నరికివేసినట్లు వారిపై కేసులు నమోదు చేసి తహసీల్దార్ రవికుమార్ ఎదుట హాజరు పర్చారు. కేసు నమోదు చేసిన 9 మందిని అరెస్టు చేసి కోర్టుకు పంపనున్నట్లు రామవరం రేంజర్ ఉమ తెలిపారు.



## ఎమ్మెల్యే ఇంటి ముందు పంచాయతీ కార్మికుల ధర్నా

కొత్తగూడెం, జూలై 18 - ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శాసనసభ్యుల ఇంటి ముందు గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు జేఏసీ నాయకులు ధర్నా, సామూహిక రాయభారం నిర్వహించారు. గత 13 రోజులుగా రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, ఎస్ఐ, పీఎఫ్ పర్మినెంట్ తదితర డిమాండ్ల సాధనకు సమ్మె జరుగుతుందని, సమ్మెలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇంటి ముందు ధర్నా, సామూహిక రాయభారం కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందని జిల్లా జేసీసీ చైర్మన్ ఏజే రమేష్, సెక్రటరీ జనరల్ యూసఫ్‌లు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్


కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 18 - ప్రభాతవార్త:



రామవరం ప్రాంతంలో ప్రతీరోజు బిక్షాటన చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న వయోవృద్ధుడు మంగళవారం ఉదయం హఠాత్తుగా మరణించారు. స్థానికుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ సంఘటనా స్థలానికి చేరుకొని కౌన్సిలర్ మునిగడప పద్మతో, మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని అప్పటికప్పుడు టూ టౌన్ సీఐతో మాట్లాడి పోలీసులను పిలిపించి పంచనామా నిర్వహించారు. శవాన్ని కొత్తగూడెం మున్సిపల్ వైకుంఠ రథం ద్వారా అక్కడి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించజేసి ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి శవ నిర్ధారణ ధృవీకరణ ఇప్పించి ప్రభుత్వ ఆస్పత్రి నుంచి రామవరం గోధుమవాగు స్మశానవాటికకు తరలించారు. మృతదేహానికి అంత్యక్రియలు అయ్యేంత వరకు మున్సిపల్ సిబ్బందితో ఉండి కార్యక్రమం దగ్గరుండి జరిపించారు. ఆమె వెంట కౌన్సిలర్ మునిగడప పద్మ, బీఆర్ఎస్ నాయకులు గౌస్, మొయినుద్దీన్, మజీద్, చంద్రయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, జవాన్లు రామారావు, రాజేష్, పారిశుధ్య కార్మికులు హంజత్ ఖాన్, రాము, ఓదేలు, రాంరాజేష్, సల్మాన్‌లు పాల్గొన్నారు.

# రూ.2.60కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

-ఎస్‌డీఎఫ్ రూ.2కోట్లు, సుడా నిధులు రూ.60లక్షలతో పనులు





ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరంలో ఎస్‌డీఎఫ్, సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కార్పొరేషన్ పరిధిలో గల అన్ని డివిజన్లకు మౌలిక వసతులను ఏర్పాటు కొరకు కోట్ల రూపాయలను తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎస్‌డీఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ.50కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 32 కిలోమీటర్ల మేర సీసీ కాల్వలు నిర్మిస్తున్నామని వివరించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.2కోట్లతో సీసీ డ్రెయిన్లకు శంకుస్థాపన, సుడా నిధులు రూ.60లక్షలతో సీసీ రోడ్స్ నిర్మాణ పనులకుగాను మొత్తం రూ.2.6కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించడం జరిగిందన్నారు. నగరంలోని 12వ డివిజన్ వరదయ్య నగర్-1లో ఎస్‌డీఎఫ్ నిధులతో రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ దంసలాపురంలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.1.10కోట్లతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 23వ డివిజన్ ఎస్పీ ఆఫీస్ రోడ్డులో సుడా నిధులు రూ.20లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను ప్రారంభోత్సవం చేశారు. 44వ డివిజన్ బస్ డిపో రోడ్‌లో సుడా నిధులు రూ.20లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను ప్రారంభోత్సవం చేశారు. 7వ డివిజన్ ఖానాపురం ప్రభుత్వ పాఠశాల వద్ద సుడా నిధులు రూ.20లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నగర మేయర్ పునుకొల్లు నీరజ, సూ చైర్మన్ విజయ్‌కుమార్, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, డిఈలు స్వరూపరాణి, నవ్య జ్యోతి, రంగారావు, ధరణి కుమార్, ఏఈ సతీష్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మినాగేశ్వరరావు, మేడారపు వెంకటేశ్వర్లు, మక్బూల్, పాలెపు విజయ, నాగండ్ల కోటి, దండా జ్యోతిరెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, బ్రహ్మారెడ్డి, పాలెపు వెంకటరమణ, సత్యాల మధు, అంజిరెడ్డి, బిక్షం, లింగనబోయిన లక్ష్మణ, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక గర్జనను జయప్రదం చేయండి

-జి.రామయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: కనీస వేతనాల 5 జీవోలను గెజిట్ చేయాలని, 68 షెడ్యూల్డ్ జీవోలు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలని, కాంట్రాక్టు- ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 4న హైదరాబాదులో జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య కార్మికవర్గాన్ని కోరారు. కార్మిక గర్జన గోడ పత్రికలను మంగళవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో(ఐఎఫ్‌టియు కార్యాలయం) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల, వేతనాల, ఇతర సమస్యల సాధనకై ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఆగస్టు 4న నిర్వహించబోయే కార్మిక గర్జన సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, ఖమ్మం ఏరియా కార్యదర్శి కే.శ్రీనివాస్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, పేరబోయిన వెంకన్న, బొమ్మకంటి రమేష్, జి.గరువయ్య, కాంతయ్య, మలుసూరు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు




-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి అర్హత కేటీఆర్‌కు లేదని మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ ఆరోపణలు సిగ్గు చేటని విమర్శించారు. కేటీఆర్ మాటలు వింటుంటే దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఒక దిక్సూచి అని, కష్టకాలంలో దేశానికి అన్నం పెట్టిన చరిత్ర కలిగిన కుటుంబ వ్యక్తిపై ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. అమెరికా క్లబ్, పబ్, ఢిల్లీ లిక్కర్ స్కాం కల్చర్, కేటీఆర్ కుటుంబాన్ని దేనిని అన్నారు. ఎవరి ప్రభుత్వంలో రైతుకు మంచి జరిగిందో రైతులకు తెలుసని, ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్న నాయకులకూ తెలుసని అన్నారు. చేయని పని చేస్తున్నామని చెప్పుకోవడం బీఆర్ఎస్‌కు అలవాటైపోయిందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, తప్పుడు ఆరోపణలతో ప్రజల్ని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాబోయేది రైతు ప్రభుత్వం అని, రైతు డిక్లరేషన్ అమలు చేసుకోవడం కాయమని అన్నారు. విలేకరుల సమావేశంలో వీరితోపాటు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు, ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర మైనార్టీ నాయకులు బోహెచ్ రబ్బాని, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నాయకులు మారం కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అధికారులు అందుబాటులో ఉండాలి

-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 18 ః వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు రెండు, మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని రెవెన్యూ, పీఆర్, పోలీసు, నీటిపారుదల శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పలు గ్రామాల్లో పాత మట్టి గోడలు, తడిసిన ఉన్న కరెంటు స్తంబాల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికిప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

**పట్టాలు రాని రైతులు సర్వే రసీదులు ఇవ్వాలి**

పినపాక నియోజకవర్గంలో ఏడు మండలాల్లోని ఆదివాసీ గిరిజన రైతులు పోడు భూములు సర్వే నిర్వహించి పట్టాలు రానివారు ఎవరైనా ఉంటే వారి వద్ద ఉన్న రసీదులు తీసుకువచ్చి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో అర్హులైన రైతులకు పోడు భూములకు హక్కు పత్రాలు అందజేయడం జరిగిందని పోడు భూముల సర్వే జరిగి హక్కు పత్రాలు రాని వారు ఉంటే సర్వే రసీదులు క్యాంపు ఆఫీసులో అందజేయాలని ఆయన తెలిపారు.

# బీఎస్‌పీ పార్టీ సీనియర్ నాయకుడి మృతి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



స్థానిక 23వ డివిజన్ బీఎస్‌పీ పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల వీరయ్య సోమవారం రాత్రి తన నివాసంలో మరణించారు. వీరయ్యకు భార్య, ఐదుగురు పిల్లలు ఉన్నారు. బండ్ల వీరయ్య మృతి పట్ల స్థానిక కార్పొరేటర్ ఎస్.కే.మక్బూల్, స్థానిక ప్రజలు, వివిధ పార్టీల ముఖ్యనాయకులు వీరయ్య పార్థివదేహానికి నివాళులర్పించి, వారి భార్య, పిల్లలకు మనోధైర్యాన్ని కల్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.




## చిన్నారులకు యువ ఫౌండేషన్ బ్యాగులు అందజేత

*అశ్వాపురం,జులై18,ప్రభాతవార్త.*



మల్లెలమడుగు పంచాయతీలోని సవళ్ళగూడెం యువ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం చింతకుంట కాలనీలోని అంగన్‌వాడీ చిన్నారులకు మ్యాపులు, బ్యాగులు అందజేశారు.గతంలో మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఫౌండేషన్ చింతకుంటలో నివాసంవుండే వలస గొత్తికోయల పిల్లలకు చేయూతనందించాలనే సంకల్పంతో పాఠ్యపుస్తకాలు, బ్యాగులు అందజేసినట్లు ఫౌండేషన్‌సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానాది వీరరాఘవులు,ఐతంరాజుల ఉపేందర్,కోడి ప్రశాంత్,కందుకూరి కార్తీక్, గుండె సాయికిరణ్,ముత్యాల శ్రీనాథ్,ఐతంరాజుల మహేష్,గుగ్గిల్ల ప్రసాద్,పద్దం మనోజ్,అంగన్‌వాడి టీచర్ దీప్తి,చిన్నారుల తల్లిదండ్రులు,చిన్నారులు పాల్గొన్నారు.

## పొంగులేటికి ఆహ్వానం పలికేందుకు నాయకులు భారీగా తరలిరావాలి

*అశ్వాపురం,జులై18,ప్రభాతవార్త.*

ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రాష్ట్రప్రచార కమిటి కో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాక



మొదటిసారి ఖమ్మం వస్తున్న సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు 20న(గురువారం) మధ్యాహ్నం ఒంటిగంటకు ఖమ్మం జిల్లా సరిహద్దు కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం వద్దకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరు కావాలని శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు తెలిపారు.

## మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

**-రైతులలో చిగురిస్తున్న ఆశలు**

*పినపాక,జులై18,ప్రభాతవార్త.*

గత రెండురోజులుగా మండలవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు చిన్నపాటి చెరువులు,కుంటలు నిండటంతో రైతులు వానాకాలం వరినాట్లకు సమాయత్తమవుతున్నారు.ఇప్పటివరకు ఆశించిన వర్షాలు పడకపోవడంతో రైతులు నిరాశతో వున్నారు.తుఫాను ప్రభావంతో మరో ఐదురోజుల పాటు వర్షాలు పడతాయని వాతావరణశాఖ తెలియజేయడంతో భూగర్భజలాలు పెరిగి బోర్లకింద వేసుకునే పంటలకు అనుకూలంగా వుంటుందని రైతులు పేర్కొంటున్నారు.వర్షాలు సకాలంలో పడకపోవడంతో ఖరీఫ్ సాగు ఆలస్యంగా ప్రారంభమైంది.రబీ సాగులో ధాన్యం చేతికొచ్చే సమయంలో అకాలవర్షాలకు ప ంట నష్టపోయిన రైతులు ఈ ఏడాది కేంద్రప్రభుత్వం ధాన్యం క్వింటాలుకు 143 రూపాయలు పెంచడంతో ఆశావహదృక్పథంతో ముందుకు సాగుతున్నారు.



## విద్యార్థినీకి ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :*




శ్రీమంత్‌రెడ్డి ఎడ్యూకేషన్ అండ్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేద విద్యార్థినీ అటుకూరి బిందుమాదవి చదువు కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సొసైటీ నిర్వహకులు ఎస్.వెంకటేశ్వరరెడ్డి, బి.సుబ్బారెడ్డి, బి.రమణకుమార్, ఐ.వెంకటేశ్వర్లు, పి.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో కొనసాగిన పంచాయతీ కార్మికుల సమ్మె

*అశ్వాపురం,జులై18,ప్రభాతవార్త.*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారానికి 13వ రోజుకు చేరింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా,సమ్మె ప్రాంతంలోని భవనం వరండా,మెట్లపై కూర్చొని మండలంలోని 24పంచాయతీల కార్మికులు సమ్మెలో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకు అందజేశారు.పంచాయతీ కార్మికుల సమ్మె ప్రభావంతో పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది.ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.35 విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును జె.పాపమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, యాదగిరిగౌడ్, జావీద్‌పాషా, రవి, రంజిత్, శ్రీను, లక్ష్మణ్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## గోదావరి కరకట్టకు మరమ్మత్తులు

**-ఇసుక బస్తాలతో కరకట్టను పటిష్టం చేసిన నీటిపారుదల శాఖ సిబ్బంది**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం వర్క్‌షాపు గ్రామాల మధ్య ఉన్న గోదావరి కరకట్టకు నీటి పారుదల శాఖ అధికారులు మంగళవారం ఇసుక బస్తాలతో కరకట్టను పటిష్ట పరిచారు. గత సంవత్సరం గోదావరి వరదలకు వర్క్‌షాపు గ్రామం వద్ద కరకట్టపై నుండి నీరు ప్రవహించడంతో కరకట్ట మరమ్మత్తులకు గురైంది. గోదావరి వరద ప్రవాహం తగ్గిన తరువాత మట్టితో కరకట్ట మరమ్మత్తులను అధికారులు చేపట్టారు. ఇటీవల ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటి మట్టం పెరుగుతుండడంతో ముందు జాగ్రత్త చర్యగా గత సంవత్సరం మరమ్మత్తుకు గురైన కరకట్ట ప్రదేశంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఈ రాజుసుహాస్ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలను నింపి కరకట్టను పటిష్ట పరిచారు. అలాగే దుమ్ముగూడెం గ్రామం వద్ద గోదావరి కరకట్టకు ఉన్న మూడు స్లూయిస్‌ల ప్రాంతంలో గోదావరి నీరు గ్రామంలోకి ప్రవేశించకుండా ఇసుక బస్తాలతో స్లూయిస్‌లు ఉన్న ప్రాంతం వద్ద పేర్చి లీకేజీలు లేకుండా స్లూయిస్‌లను పటిష్ట పరిచారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది ఎం.డీ.మస్తాన్‌వలీభేగ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు రాని పోడురైతులకు పట్టాలు మంజూరు చేయాలి

**-ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఐటిడిఏలో వినతిపత్రం సమర్పించిన రైతులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని సింగవరం గ్రామపంచాయతీలో ఉన్న సింగవరం, ఎన్.లక్ష్మీపురం గ్రామాలకు చెందిన పోడు వ్యవసాయ రైతులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నూపా సీతయ్యలు, అదికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం



సింగవరం, ఎన్.లక్ష్మీపురం గ్రామాలకు చెందిన పలువురు రైతులతో కలిసి భద్రాచలం ఐటిడిఏ పీవో కార్యాలయంలో పోడు పట్టాలపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఎన్నో సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న సుమారు 80 మంది రైతులకు పోడు పట్టాలు అందలేదని, ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పోడు రైతులకు హక్కు పత్రాలు పంపిణీ చేసిందని,కానీ రెండు గ్రామాలకు చెందిన రైతులకు హక్కు పత్రాలు అందలేదని సంబంధిత అధికారులు స్పందించి హక్కు పత్రాలు రాని రైతులకు హక్కు పత్రాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ నాయకుడు వెంకటేష్, కోటేశ్వరరావు, దుర్గారావు, మాజీ సర్పంచ్ వర్సా తిరుపతమ్మ, రైతులు పాయం లక్ష్మి, నూపా సత్యనారాయణ, వర్సా పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు పంటలు కావాలా.. మూడు గంటలు కావాలా..

## - రైతులు తేల్చుకోవాల్సిన సమయమిది- జై కిసాన్ నినాదాన్ని నిజం చేసి నేల

## - దేశానికి అన్నపూర్ణగా మార్చిన వేళ - కాంగ్రెస్ కరెంట్ కుట్రలను తిప్పి కొట్టాలి..-

### ఎమ్మెల్యే హరిప్రియ పిలుపు



ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రైతులకు మూడు పంటలు కావాలా.. మూడు గంటల విద్యుత్తు కావాలా అంటూ ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాలతో టీ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి రైతులకు మూడు గంటల కరెంట్ చాలు, 24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదని చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రైతు వేధికల ద్వారా రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు పంచాయతీలో మంగళవారం జరిగిన ఎమ్మెల్యే ఆవేశంగా మాట్లాడారు. రైతు వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ కుట్రలను రైతులకు వివరించేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ అంటే నిరంతరంగా వెలుగులు ఇచ్చేందని, కాంగ్రెస్ అంటే కటిక చీకట్లని అభివర్ణించారు. తెలంగాణ రైతుకు మానని గాయం తొమ్మిదేళ్ల తెలుగుదేశం పార్టీ పాలన తెలంగాణ రైతకు నరకయాతన ఉచిత విద్యుత్తు పథకానికి ఉరేస్తామన్న కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు. దేశానికి అన్నపూర్ణగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన మార్పులను చూసి ఓర్వలేక కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని అన్నారు. నాడు అయినా.. నేడు అయినా.. ఏనాడైనా స్వతంత్ర భారత చరిత్రలో కరెంట్ కష్టాలకు ఏకైక కేరాఫ్ అడ్రస్ ఒక్క కాంగ్రెస్ అని ఎమ్మెల్యే హరిప్రియ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులు తేల్చుకోవాల్సిన సమయం ఇదేనని నొక్కానించారు. జై కిసాన్ నినాదాన్ని నిజం చేసి నేల తెలంగాణ అని అభివర్ణించారు. మూడు గంటల విద్యుత్తుతో ఏం పంట పండిస్తారని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 24 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇచ్చి రైతులకు రాజయ్యారని కొనియాడారు. కార్యక్రమంలో రైతులతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

-

# సింగరేణి పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రధానం



ఇల్లెందు, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆదేశాలతో సింగరేణి పాఠశాల విద్యార్థులకు 123వ వారం కార్యక్రమంలో భాగంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం అనే కార్యక్రమంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆజాది కా అమృత్ మహోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలపిరాఉ. ఈ కార్యక్రమంలో గనులు, విభాగాలలో పనిచేసే ఉద్యోగులకు, ఆరోగ్య పట్ల, పర్యావరణం పట్ల దేశభక్తి పట్ల, ఇందన వినయోగం పట్ల, పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సామాజిక బాధ్యతను పెంపొందపించామన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర, వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక బాధ్యత, అదే విధంగా పాఠశాల విద్యార్థులకు పై అంశాలపై వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించి వారిలో నైపుణ్యాన్ని, సామాజిక పరిపక్వతను పెంపొందించామన్నారు. ఉపరితలగని ప్రభావిత, పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యం కొరకు మొబైల్ వ్యాన్ ద్వారా, వివిధ రకాల ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వారికి మందులు, శానిటైజర్, మాస్కులు అందజేస్తూ ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏరియా ఇంజనీరు ప్రభాకరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామ చంద్ర, డీజీఎం సర్వే బాలాజీనాయుడు, డీవైపీఎం శ్రీహరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పోడుసాగుదారులందరికీ పట్టా హక్కు కల్పించాలి : మధు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు సాగుదారులందరికీ పట్టా హక్కు కల్పించాలని, కేసీఆర్ ప్రభుత్వం చట్టాన్ని ఉల్లఘించి చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తూ పేదలకు తీవ్రమైన అన్యాయం చేసిందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు విమర్శించారు. మంగళవారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న 11.50 లక్షల మంది పోడు సాగుదారులందరికీ పట్టాలిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారని, కేవలం 4 లక్షల ఎకరాలకు పట్టాలిచ్చి చేతులు దుపుకున్నారని విమర్శించారు. ఎన్నో దశాబ్దాలుగా ఏజెన్సీలో ఆదివాసి, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు వేలాదిమందికి పట్టాలివ్వకుండా తీవ్రమైన అన్యాయం చేశారని అన్నారు. పోడు భూములను లాక్కొని కార్పోరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేసే కుట్రదాగి ఉందని బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపు విధానాలను ప్రజలు అర్థం చేసుకొని పోడు భూముల పట్టాలకై పేదలందరూ ఐక్యంగా ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ ఇతర విప్పలవ సంస్థల ఆధ్వర్యంలో తెగించి కొట్లాడి భూముల రక్షణ కోసం ప్రాణాలర్పించి భూములను రక్షించి, పట్టాలు కావాలని కొట్లాడామని తెలిపారు. పోడు భూముల కోసం పోరాడుతామని కొందరు అధికార పార్టీ ముసుగులో ప్రజల నుంచి దూరమైన వారు ప్రజల మధ్య వైరమ్యాలు సృష్టించి తమ రాజకీయ లబ్ధికోసం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. దీనికై ఈనెల 19న మాణిక్యారంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వెళ్లడించారు. 22 నుంచి 30 వరకు జీపుజాత నిర్వహించి 31న భద్రాచలంలో ప్రదర్శన చేసి సభ నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని మధు పిలుపునిచ్చారు. సమావేశంలో డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు, మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, ఎంపీటీసీ ఈసాల పాపమ్మ, సర్పంచులు చింత రజిత, వాంకుడోతు శ్రీను, బానోతు సంతు, మోకాళ్ల కృష్ణ, నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఎట్టి నర్సింహారావు, కోడి శ్రీరాములు, రామిటంకి అంజయ్య, చింత నర్సింహారాఉవ, జోగా కృష్ణ, మూడు మాలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అప్పగించిన పోలీసులు

కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త: కామేపల్లి పోలీసులు పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్‌ను మంగళవారం అప్పగించారు. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. సాతానిగూడెంకు చెందిన గుగులోత్ సాయిరాజ్ మొబైల్ పోగొట్టుకొని కామేపల్లి పోలీస్ స్టేషన్‌కు రాగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెయిర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితుడిని పిలిపించి సెల్ ఫోన్‌ను అప్పగించారు. దీంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా



ఇల్లెందు, ప్రభాతవార్త : పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలను పెంచి పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, 8 గంటల పి విధానాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు బీమా కింద రూ.10 లక్షలు చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరుతూ 13 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు ప్రదర్శనగా వచ్చి ధర్నా చేశారు. అనంతరం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని వందలాది మంది కార్మికులతో ఎంపీడీవో కార్యాలం నుంచి ప్రధర్శన ప్రారంభమై గోవింద్ సెంటర్, కొత్త బస్టాండ్, బుగ్గవాగు, పాత బస్టాండ్ సెంటర్, జగదాంబసెంటర్, జేకే కాలనీ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శన కొనసాగింది. వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ తొగర సామేల్, సీఐటీయూ డివిజన్ కన్వీనర్ ఎస్ఏ నబి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కొక్కు సారంగపాణి, ఎస్‌కె యాకూబ్‌షావలి, బానోత్ రామ్‌సింగ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి సైదులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తోడేటి నాగేశ్వరరావు, పాయం వెంకన్న, రామిశెట్టి నరసింహారావు, బిళ్లకంటి సూర్యం, బంధం నాగయ్య, రామల్ల మోహన్‌రావు, గుగులోతు లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్, రాకేష్, పేర్ల వెంకన్న, ఎం.బిచ్చు, ఎం.సతీష్, సుమలత, అరుణ, కిరణ్, నాగరాజు, విజయ్, కుమార్, గోపితో పాటు ఇల్లెందు, బయ్యారం, టేకులపల్లి, గార్ల, కామేపల్లి మండలాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికలో నిరుపేద బీసీలకు ప్రాధాన్యతను ఇవ్వాలి

కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త: లబ్ధిదారుల ఎంపికలో నిరుపేద బీసీలకు ప్రాధాన్యతను ఇవ్వాలని బిజెపి వోబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ డిమాండ్ చేశారు. అర్హులకు ఎంతమాత్రం అన్యాయం చేయవద్దు అన్నారు. జాస్తిపల్లి పంచాయతీ కార్యదర్శితంబళ్ల రమేష్‌ను బీసీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారితో మంగళవారం కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు. జాస్తిపల్లి గ్రామంలో బీసీలకు అందజేయనున్న రూ.లక్ష పథకం విషయంలో అర్హుల జాబితాలో అన్యాయంగా ఎంతో మంది నిరుపేదల పేర్లను తొలగించారని ఆరోపించారు. ధనవంతుల పేర్లు ఉంచి పేదలకు అన్యాయం చేసే విధంగా లిస్ట్ తయారు చేశారని అన్నారు. జరిగిన అవకతవకలను సత్వరమే సవరించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి రమేష్ స్పందించి ఈ విషయాన్ని ఎంపిడీవో దృష్టికి తీసుకెళ్తానని తొలగించిన పేర్లను చేరుస్తామని హామీ ఇచ్చిన్నట్లు వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాయల రమణ, గ్రామ పెద్దలు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటకు రూ.150కోట్లతో మరో పామాయిల్ కర్మాగారం

**నేడు కర్మాగార నిర్మాణ పనులు ప్రారంభం**

## ఎమ్మెల్యే మెచ్చాను ఆహ్వానించిన ఆయిల్‌ఫెడ్ చైర్మన్

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటకు రూ.150కోట్లతో మరో పామాయిల్ కర్మాగారాన్ని ప్రభుత్వం మంజూరి చేసింది. కాగా బుధవారం సదరు పామాయిల్ కార్మగారానికి సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. ఈ మేరకు మంగళవారం ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల



రామకృష్ణరెడ్డి ఎమ్మెల్యే స్వగ్రామమైన తాటిసుబ్బన్న గూడెం వెళ్ళి గొర్రెగుట్ట లక్ష్మినర్సిం హ స్వామి ప్రసాదాన్ని అందజేసి ఆహ్వానించారు. ఈ ప్రాంత పామాయిల్ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్‌ను విన్నవించుకోగా రూ.150కోట్లతో అదనంగా పామాయిల్ కర్మాగారం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కాగా రూ.37కోట్లకు సంబందించిన పనులను నేడు ప్రారంభించనున్నారు. పామాయిల్ సాగు ఇతర అంశాలపై ఎమ్మెల్యే, చైర్మన్‌లు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్మాగార మేనేజర్‌లు బాలకృష్ణ, కల్యాణ్, నాగబాబు, శీమకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# మహిళ డ్వాక్రా సంఘాల్లో అవినీతి

*మహబూబాబాద్ న్యూస్‌సెంటర్, జూలై18, ప్రభాతవార్త*
మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లిలో డ్వాక్రా సంఘాల్లో అవినీతి జరిగిందని మంగళవారం పెద్దఎత్తున మహిళలు రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించారు. ఈదులపూసపల్లి శివారు తండాలైన దర్గతండా, శీత్లతండా, ఈరియాతండా, రేగడిగూడెంతండాలకు చెందిన డ్వాక్రా సంఘలకు చెందిన డబ్బులను చెల్లించకుండా ఆర్‌పి(రిసోర్స్ పర్సన్)లు రాధిక, భాగ్యలక్ష్మి, వివోఏ శైలజలు ముగ్గురు కలసి దాదాపు 38సంఘాలకుపైగా ఉన్న సంఘాల డబ్బులను తమ సొంత ఖర్చులకు వాడుకున్నారని ఆరోపిస్తున్నారు. తాము ఎంతో కష్టపడి కూలీనాలి చేసి డబ్బులను పొదుపుచేసుకుంటే అట్టి డబ్బులను బ్యాంకులో



జమచేయకుండా మోసం చేశారని ఆరోపిస్తున్నారు. దాదాపు రెండు గంటలపాటు ఈదులపూసపల్లి - కేసముద్రం ప్రధాన రహదారిపై బైటాయించడంతో వాహనాలన్ని ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్సై రామ్‌చరణ్ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామనడంతో ఆందోళన విరమించారు. సంబందిత అధికారులు అక్కడకు చేరుకొని మొత్తం గ్రూపుల వివరాలు తెలుసుకొని రోజుకో 10గ్రూపుల చొప్పున లెక్కలు చేసి బాద్యులపై చర్యలు తీసుకుంటామని ఎపియం తిలక్ తెలిపారు.

# దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి

*మహబూబాబాద్, జూలై18, ప్రభాతవార్త*
రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన జివో నెంబర్ 58,59 కింద వచ్చిన ధరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ మాట్లాడుతూ.. 58,59జీవో కింద జిల్లాలో దాదాపు 6974ధరఖాస్తులు వచ్చాయని డాటా ఎంట్రీ, సర్వే చేసేటప్పుడు నిర్మించిన స్థలం ఎంత ఉంది, మొత్తం స్థలం ఎంత ఉందో



చూసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి వాటిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించి ఉన్న కట్టడాలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. 59జివో కింద నివాసయోగ్యానికి అనువుగా ఉండి నిర్మాణం ఉంటేనే రెగ్యులర్ చేయాలని, కమర్షియల్‌గా నిర్మాణం చేపట్టినట్లైతే రిజక్ట్ చేయాలన్నారు. వ్యవసాయ భూమికి సంబందించి అర్బనైజేషన్ కారణంగా ప్రజలు ఇళ్లస్థలాలుగా మార్చుకునే ప్రక్రియ జరుగుతుందని అలా కట్టుకున్న ఇళ్ల నిర్మాణాలపై అధికారులు దృష్టిపెట్టి వాటి స్థితిని రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో రమేష్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, తహశీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన

*గార్ల, జులై18 ప్రభాతవార్త:*
మండల పరిధి సీతంపేట గ్రామంలో సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ఆద్వర్యంలో మంగళవారం వైద్యులు, వైద్యసిబ్బందితో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరానికి గ్రామంలో ఓమోస్తరు వర్షం పడుతున్నా లెక్కచేయక పెద్దమొత్తంలో వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవడంతో వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. సీతంపేట గ్రామపంచాయితీ సర్పంచ్ బాణోత్ లావణ్యశ్రీనివాస్, బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు మాళోత్ శివనాయక్,లు ముఖ్య అతిధులుగా పాల్గొని వైద్యులతో కలిసి వైద్యశిభిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ అవినాష్, డాక్టర్ సాయిలక్ష్మీ, డాక్టర్ నవ్య,లు రోగులను పరీక్షించి



వైద్యసరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడుతు వర్షాభావంగా ఉన్నా విషజ్వరాలు, జలుబు,దగ్గు, విరోచనాలు, వాంతులు, మోకాళ్ళ నొప్పులు, కంటి, హైపర్‌టెన్షన్, డయాబెటిస్, గర్భిణీ స్త్రీలు వివిధ రోగాలకు సంబందించిన సుమారు 200మందికి పైగా పరీక్షించి ఉచితంగా సంబందిత మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. వర్షాకాలం కావున ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిలువలేకుండా జాగ్రత్తలు వహించాలని, ఎటువంటి రోగసమస్య అయిన నిర్లక్ష్యం చేయక వెంటనే ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు. సీజనల్ వ్యాధులు భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలుఅంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెచ్‌వి బుజ్జమ్మ, ఏఎన్ఎం అనసూర్య, సదలిబాయి, తార, ఫార్మసిస్టు సుందర్‌లాల్, ఆశావర్కర్లు భద్రమ్మ, నమ్మి, లక్ష్మీ, సీతమ్మ, దుర్గమ్మ, సుజాత, తదితరులున్నారు.




## ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించిన జిపి కార్మికులు



*అశ్వారావుపేట రూరల్, జూలై 18 ప్రభాతవార్త:*
గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఇంటిని ముట్టడించారు. రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు జిపి కార్మికుల సమ్మె 13వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో అశ్వారావుపేట, ములకలపల్లి మండలాలకు చెందిన కార్మికులు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చాకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్, పంచాయతీ రాజ్ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అశ్వారావుపేట, ములకలపల్లి మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఎసి నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం పాఠశాలలో వాయిస్4 గర్ల్స్ కార్యక్రమం



*దమ్మపేట, జూలై 18 ప్రభాతవార్త:*
మండలంలోని దుర్గం గొల్లగూడెం గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో వాయిస్4 గర్ల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పెద్ద గొల్లగూడెం, భీమునిగూడెం, అశ్వారావుపేట, అనంతరం, కావిడగుండ్ల ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాలల విద్యార్థినిలు దాదాపు 265 మంది పాల్గొన్నారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యంలో భాగంగా బాలికలకు విద్య యొక్క ప్రాధాన్యత, హక్కులు, ఉన్నత శిఖరాలను అధిరోహించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పామాయిల్ కర్మాగారాన్ని పరిశీలించిన చైర్మన్



*దమ్మపేట, జూలై 18 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ క్రమంలో కర్మాగార పనితీరు, క్రషింగ్ విదానం, ఇతర అంశాలను పరిశీలించారు. కర్మాగార సామర్ద్యాన్ని 30టన్నులకు పెంచుతున్న సందర్భంగా కర్మాగార మేనేజర్ కల్యాణ్‌ను ఫ్యాక్టరీ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్మాగార సిబ్బంది, పామాయిల్ రైతు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**-కాంగ్రెస్‌లో చేరిన పలువురు**
**-కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : రామ్మూర్తి నాయక్**





*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 18*

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని మొట్లగూడెం, చింతలపాడు, రేలకాయలపల్లి పంచాయతీల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఉన్నతిని ప్రజలకు కాంగ్రెస్ నేతలు తెలిపారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు స్వర్ణబాక శ్రీను, సూరపాక మహేష్‌తో పాటు సురేందర్, నరేష్, అరెం రాంబాబు, తాటి రామారావు, కళ్యాణ్, రవితేజ, రమేష్ రామారావు, పెద్ద రమేష్‌లను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలోకి చేరడం చాలా గర్వించదగ్గ విషయమని నేటి బిఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసుగుచెందారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకరావాలనే లక్ష్యంతో ప్రజలు ఉన్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలు ఆశించి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తే నేడు దానికి వక్రభాష్యం చెపుతూ కాంగ్రెస్‌పార్టీపై నిందలు మోపడం సరికాదన్నారు. రైతుల బాధలను గమనించే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏక కాలంలో రూ 2లక్షల ఋణాల మాఫీతోపాటు ఎకరాకు రూ. 15వేల పెట్టుబడి సాయం, పంటల బీమా, 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందజేస్తుందన్నారు. ఏనాడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను విస్మరించలేదని అమలు చేయడమే పార్టీ లక్ష్యమన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి నేడు ప్రజలు గుర్తించారన్నారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజల కష్టాలు తీరుతాయని, రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు అందరూ ఐక్యంగా పనిచేస్తూ కాంగ్రెస్‌పార్టీ అధికారమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ బద్రునాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, పురం గోవర్ధన్, బుగ్గా సురేందర్, మీడియా కోఆర్డినేటర్ పవన్ కల్యాణ్ భూక్యా బాలు,భద్రు, వీరయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మేలుకో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 18*

మండల పరిధిలోని చర్లపల్లి రైతువేదికలో నిర్వహించే రైతన్న మేలుకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. కారేపల్లిలోని మండల పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 3 గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా. మూడు పంటలకు నీరిచ్చే బిఆర్ఎస్ కావాలా అనే అ ంశంపై ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. గత 9 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తుంటే అధికార దాహం కోసం కాంగ్రెస్‌పార్టీ ఉచిత విద్యుత్‌చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు సరికావన్నారు. రైతుల ప్రయోజనాలు ఆశించి రైతుబంధు,రైతుబీమా వంటి కార్యక్రమాలు అమలుచేస్తూ రైతన్నలకు వెన్నంటి ఉన్న బిఆర్ఎస్ పాలనను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. గ్రామాల్లో రైతులకు వ్యవసాయసమాచారం అందివ్వడంతోపాటు లక్షలాది రూపాయల వ్యయంతో రైతుల వేదికలను నిర్మించి వ్యవసాయ సిబ్బందిని రైతులకు అందుబాటులో ఉంచిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. ప్రతి నిత్యం రైతుల మేలు కోరే ప్రభుత్వం పనిచస్తుంటే కాంగ్రెస్‌పార్టీ విమర్శలు చేయడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపిపి రావూరిశ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, ఎండి హనీఫ్, చందు, ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ర్యాలీకి ఏఐటియుసి సంఘీభావం




*వైరా,జులై18,ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికులు వారి న్యాయమైన కోరికల కోసం 13 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం వైరా పట్టణంలో జేఏసి నాయకుల సమక్షంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఏఐటియుసి సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్‌తో పాటు సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు నాయకులు, జేఏసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కారేపల్లి,ప్రభాతవార్త, జూలై 18*



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ శ్రేష్ఠ సాఫల్య అన్నారు. పిహెచ్‌సిలో మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రధానంగా వర్షాకాలంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలను పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ద వహించాలన్నారు. ఇంటి ముందు మురుగు నీరు నిల్వ లేకుండా చూడటంతోపాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా ప్రజలెవరైనా జ్వరం, జలుబు ఇతర వ్యాధులతో బాధపడుతుంటే సమీపంలోని పల్లె దవాఖానాల్లో వైద్య పరీక్ష లు చేయించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఆరోగ్య కార్య కర్తలు ప్రతి నిత్యం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్నారని చెప్పారు. ప్రధానంగా పంచాయతీలు తమ గ్రామాల్లో పారిశుధ్యంపై శ్రద్ద వహించి సీజనల వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌ డర్ చల్లడంతోపాటు దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిం చాలని విజ్ఞప్తి చేసారు. పిహెచ్‌సిలో అందుబాటులో మందులు ఉన్నాయని తెలిపారు.

## బొక్కలతండాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

*కారేపల్లి,ప్రభాతవార్త, జూలై 18*

సింగరేణి మండలం బొక్కలతండాలో వైద్యసిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం పారిశుధ్యకార్యక్రమాలు నిర్వహించారు. గ్రామం లోగల మురికికాల్వల్లో దోమల నివారణకోసం కొబ్బరినూనె చల్లటంతో పాటు ప్రతి ఇంటికి తిరిగి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని అవగాహన కల్పించారు దోమలు చేరడం వల్ల సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్గించారు. ప్రతి నిత్యం ట్రాక్టర్ వస్తుందని, చెత్తా చెదారాన్ని వేయాలని కోరారు. గ్రామాల్లో వరద నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నా మని అన్నారు. దోమల నివారణకు బ్లీచింగ్ ఫౌడర్ చల్లడంతోపాటు మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.




## పరిసరాలు శుభ్రంగా ఉండేందుకే డ్రైడే
## : కౌన్సిలర్ సునీత ప్రసాద్



*వైరా,జులై18,ప్రభాతవార్త:*

పరిసరాలు శుభ్రంగా ఉండటానికి డ్రైడే కార్యక్రమం అని వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ అన్నారు. మంగళవారం 5వ వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మున్సిపాల్ సిబ్బందితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులో పలు గృహాలు వద్దకు వెళ్లిన కౌన్సిలర్ సునీతప్రసాద్ ఇంటి చుట్టుప్రక్కల పరిసరాలు పరిశీలించి నిల్వ ఉన్న నీరు తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లాల్‌మియా, అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, రేణుక, ప్రభాకర్, పలువురు మున్సిపాలిటీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టం ప్రకారం
## రూ.17500లు వెంటనే ఇవ్వాలి



*వైరా,జులై18,ప్రభాతవార్త:*

వైరా, కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లి, జూలురుపాడు మండలాల నుంచి వచ్చిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వైరాలో భారీ ప్రదర్శన చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. జిల్లా జేఏసి నాయకులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు, జేఏసి నాయకులు ఆవుల అశోక్, లక్ష్మీనారాయణ, పిట్టల రవి, కాసిం, బాజోజు రమణ, నరేష్,రాములు, హుస్సేన్, రాంబాబు, కంపాటి మహేష్, ఆళ్ళ శ్రీను, కొండలరావు, రాధాకృష్ణ, ముత్యాలరావు, ఐదు మండలాల నుంచి వచ్చి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే రాములునాయక్‌కి కార్మికుల డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందించారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నా తరపున ప్రభుత్వానికి తెలియజేస్తానని ఎమ్మెల్యే రాములునాయక్ అన్నారు.

## వినోద్‌ను పరామర్శించిన రామ్మూర్తినాయక్

*వైరా,జులై18,ప్రభాతవార్త:*



14వ వార్డుకు చెందిన జర్నలిస్టు కాకాటి వినోద్‌కుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడి కాలు విరిగిన విషయం తెలుసుకున్న టిపిసిసి నాయకులు ధీరావత్ రామ్మూర్తినాయక్ కట్ల రంగారావు వెళ్లి వినోద్‌ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ల సంతోష్, బానోతు సైదులు, బండ్ల కృష్ణయ్య,సంద్రు నాగరాజు, గుత్తికొండ వీరబాబు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సమన్వయంతో పనిచేయాలి

తల్లాడ, జులై 18, ప్రభాతవార్త

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వైద్యాధికారి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు సూచించారు. తల్లాడ ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయితీ రాజ్ శాఖ, ఐసిడిఎస్, ఐకెపి శాఖల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, వాంతులు, విరోచనాలు వ్యాధులు ప్రబలకుండా దిశా నిర్దేశం చేశారు.



వ్యాధులు ప్రబలకుండా సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 20వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసులోపు గల పిల్లలందరికి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు కాలేజీలలో ఈ నులి పురుగుల మందులు అయిన ఆల్బెండజోల్ మాత్రలను మింగించడానికి తగిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందించడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పంచాయతీలోని అన్ని మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి నీళ్ళు పోయే విధంగా పంచాయితీ కార్యదర్శులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సీహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రోజా, కుమారి, బేగం, ఐకెపి సిబ్బంది నిర్మల, సుభద్ర పాల్గొన్నారు.




## న్యాయం జరిగేంత వరకూ దీక్ష విరమించేదే లేదు..



కల్లూరు, జులై 18, ప్రభాతవార్త

న్యాయం జరిగేంత వరకూ దీక్షలు విరమించేదే లేదని గ్రామపంచాయితీ కార్మికుల మండల యూనియన్ అధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి అన్నారు. కల్లూరులో ఎంపిడిఓ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసి పిలుపులో భాగంగా జిపి కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు మెయిన్ రోడ్డు మీద కల్లూరు మండల గ్రామపంచాయితీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం జరిగేంత వరకు ఈ దీక్షలను విరమించేదే లేదన్నారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా రాస్తా రోకో నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కె. పుల్లారావు, మండల పంచాయితీ కార్మికుల సంఘం యూనియన్ నాయకులు ఊడల కృష్ణమూర్తి, రాజశేఖర్, ఆంజనేయులు, కె. సుధాకర్, వజీర్‌మియా, కె. వెంకటయ్య, రావూరి లక్ష్మి, జే. మంగమ్మ, చింతపల్లి శ్రీను, ప్రవీణ్‌కుమార్, మిద్దె వెంకటేశ్వర్లు, మోదుగు ప్రవీణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మిన భూమిని ఆక్రమించుకున్నాడు



కల్లూరు, జులై 18, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని జిడిబి పల్లి గ్రామంలో రెండు వేల సంవత్సరంలో 35/ఈలో గల 15 కుంటల భూమిని సంగెపు రామకృష్ణకు సమీప బంధువైన బలుసుపాటి వెంకటేష్ వైఫ్ ఆఫ్ సత్యవేణి అమ్మాడు. మళ్ళీ అతనే తెలియకుండా అతని పేరు మీదకి పట్టా చేయించుకుని మోసగించిన సంఘటన కల్లూరు మండలంలో జిడిపిపల్లిలో చోటు చేసుకుంది. విషయం ఆలస్యంగా తెలియటంతో బలుసుపాటి వెంకటేష్ భార్య సత్యవేణిపై సంఘపు రామకృష్ణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గ్రామంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. మోసగించిన విషయమై కల్లూరు ఎస్సైకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

## తల్లాడలో గ్రామ పంచాయితీ కార్మికుల భిక్షాటన



తల్లాడ, జులై 18, ప్రభాతవార్త

గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడంతో సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భిక్షాటన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఒక వైపున జోరున వర్షం కురుస్తున్నా మరో వైపు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పది రోజులు నుంచి సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం పట్ల సంఘం నాయకులు ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంతో పాటు సాధారణ సమయాల్లో కూడా పంచాయితీ కార్మికులు చేస్తున్న కష్టాన్ని ప్రభుత్వం గుర్తించినా వేతనాల విషయంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని నాయకులు డి. శ్రీనివాస్, ఎస్‌కె. మస్తాన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంగసాని శ్రీహరి, దురిశెట్టి కృష్ణ, ముచ్చింతల యెల్లయ్య, శంకర్, టి. వేలాద్రి, ఎస్‌కె. చాంద్, బి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

తల్లాడ, జులై 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో ఉపాధి హామీ పథకం పనుల ఓపెన్ ఫోరంను మంగళవారం నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాల నుండి చేసిన పనులకు సంబంధించి ఉపాధి హామి తనిఖీ సిబ్బంది గత పది రోజుల నుండి గ్రామంలో తనిఖీ చేసి, నివేదికను సమర్పించారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ డి. శిరీష, ఏపిడి లలితకుమారి, ఎస్ఆర్‌పి వెంకన్న, రమేష్, అభిలాష్, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఏపిఓ కోటయ్య, డిఆర్‌డిలు పాల్గొన్నారు.




## అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలుచేయాలి



పెనుబల్లి, జులై 18, ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలుచేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మండాలపాడు గ్రామంలో ఆయన వ్యవసాయ కార్మిక సంఘం కూలీలతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెడుతూ అందరి ద్రాక్షలా ఏ ఒక్క పథకాన్ని సమర్థవంతంగా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందించడం లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలను, ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, ప్రజా వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, ప్రజల దృష్టిని మరల్చి వేస్తుందని, ఇది ఎంత కాలం సాగదని, ప్రజల అవసరాలను గుర్తించకుండా ప్రజలను ఏళ్ళ తరబడి ఇబ్బందులకు గురిచేస్తూ ప్రకటించిన పథకాలను అమలుచేయకుండా కాలయాపన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజేపి కేంద్ర ప్రభుత్వ విధానాలపై వ్యవసాయ కార్మికులను ఏకం చేసి, పోరాటాలతో గృహ లక్ష్మి పథకాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటిలో సీటు సాధించిన నవ్యకు సన్మానం



తల్లాడ, జులై 18, ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రంలోని దర్వాడలో ఐఐటిలో సీటు సాధించిన మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన దారా నవ్యను మంగళవారం సర్పంచ్ మారెళ్ళ మమత శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నారుగూడెం పేరు ప్రతిష్ఠలు ఇనుమడింపజేసిన నవ్యను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, మారెళ్ళ మల్లిఖార్జునరావు, యల్లంకి వెంకటయ్య, తుమ్మలపల్లి రమేష్, గుమ్మా వలరాజు, మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన రైతులు



కల్లూరు, జులై 18, ప్రభాతవార్త

సంగారెడ్డి చెరువును పరిరక్షించి, ఆయకట్టు రైతులను ఆదుకోవాలని కల్లూరు ఆర్డీఓకి మంగళవారం సంగారెడ్డి చెరువు ఆయకట్టు రైతులు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని పుల్లయ్య బంజర రెవెన్యూ పరిధిలో గల సంగారెడ్డి చెరువు కింద దాదాపు 670 మంది రైతులు 654.38 ఎకరాల విస్తీర్ణంలో సాగుచేస్తున్నారని, కొంత మంది మునక పట్టాదారులు ఉద్దేశపూర్వకంగా కోర్టులో పిటిషన్ వేసి చెరువు అలుగు నిర్మాణానికి గాను తూముల మరమ్మత్తులకు అడ్డుకుని ఆయకట్టు రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల స్పందించి సంగారెడ్డి చెరువు సమస్య పరిష్కరించాలని ఆర్డీఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు ఉబ్బన గోపాలస్వామి, ప్రతాపరెడ్డి, గుండ్ల లాలయ్య, చిట్టూరి రామారావు, కుంచాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిపి

కల్లూరు, జులై 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాలలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులను మెనూ గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో టాయిలెట్లు శుభ్రంగా ఉన్నాయా లేదా అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయులు అటెండెన్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయులు తప్పకుండా సమయపాలన పాటించాలని రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, ఈజీఎస్ జెఈ పానెం పుల్లారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి జిపి కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన





నేలకొండపల్లి, జూలై 18 (ప్రభాతవార్త): తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న రిలే నిరవధికదీక్ష సమ్మెలో భాగంగా పదమూడవ రోజైన మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు గల ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి పై గ్రామ పంచాయతీ కార్మికులు నినాదాలు చేస్తూ వర్షంలో అర్ధనగ్న ప్రదర్శనతో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, మండల కార్యదర్శి చిర్ర భిక్షం, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని వారు కోరారు. అలాగే, ఈ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల టిడిపి నాయకులు గోగినేని వెంకట సీతారామారావు, వెంకటేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షులు ములుగురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, ప్రచార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, గండారపు సైదయ్య, సుధాకర్, కొలికపొంగు వీరబాబు, ఉస్మాన్, వీరయ్య, బుచ్చిరాములు, భూక్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## స్వీపర్ల దీక్షకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం



నేలకొండపల్లి, జూలై 18 (ప్రభాతవార్త): తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 23 రోజులుగా నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు ప్రభుత్వ పాఠశాలల పార్ట్ టైమ్ స్వీపర్‌లు చేస్తున్న నిరసన నిరాహారదీక్ష శిబిరాన్ని మంగళవారం సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, మండల కార్యదర్శి చిర్ర భిక్షం సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. అలాగే, ఈ ధర్నా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన వారిలో మండల టిడిపి నాయకులు గోగినేని వెంకట సీతారామారావు, వెంకటేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్ట్ టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, నాయకులు పి.నర్సింహారావు, జి.రాంబాబు, ఎస్‌కే.లాలు, బి.రాములు, బాల్య, సుఖ్యా పాల్గొన్నారు.

# గ్రామాలలో పంచాయితీ ట్రాక్టర్లను అడ్డుకున్న కార్మికులు





కామేపల్లి, జూలై 18 (ప్రభాతవార్త): గత 13రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెకు సర్పంచులు,ఇతర ప్రజాప్రతినిధులు,పంచాయితీ కార్యదర్శులు, రాజకీయ నాయకులు సహకరించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి ఎన్వీ రాకేష్, సీపీఎం మండల నాయకులు బాదావత్ శ్రీను కోరారు.కామేపల్లి,పింజరమడుగు గ్రామాలలో మంగళవారంజీపీ ట్రాక్టర్ల ద్వారా కొనసాగిస్తున్న పారిశుధ్య పనులను కార్మికులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏళ్ళ తరబడి గ్రామ పంచాయితీ కార్మికులు చాలీచాలని జీతాలతో బ్రతుకులు ఈడుస్తున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బ్రతుకులు మారుతాయని ,మా జీతాలు పెరుగుతాయని, మాకు పర్మినెంటన అవుతుందని, ఎన్నో ఆశలతో తెలంగాణ ఉద్యమంలో కొట్లాడినారని తెలిపారు.అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా గ్రామ పంచాయితీ కార్మికుల బ్రతుకులు మారలేదన్నారు.ఇప్పటికైనా తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక జేఏసీని పిలిచి చర్చలు జరిపి పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వాళ్ళకు జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు.గ్రామ పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మెకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం నాయకులు నరాటి నాగేశ్వరరావు, శీలపాక శేషయ్య, వర్ల ఈసాక్,మేకల మల్లికార్జున్, మేకల రామారావు, జర్పుల దశరథ్, వీరు, అజ్మీర రమేష్ నాయక్, నవీన్, కన్నెబోయిన హనుమంతరావు, పెరుగు శ్రీను, భక్తియా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతీరాం, రామా, సురేష్,వంశీ పాల్గొన్నారు

## సతీష్ ఇంటిపై ఉద్దేశ్యపూర్వకంగా కొందరు దాడి

తిరుమలాయపాలెం, జూలై 18, (ప్రభాతవార్త): దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన విలేఖరి బోడపట్ల సతీషన ఇంటిపై వాహనాలపై దుండగుల దాడిని ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు ఖండించారు. సమాజంలో ఎన్నో వాస్తవ కథనాలను ప్రజలకు అందిస్తూ సమాజంలో జరుగుతున్న దారుణాలను దోపిడీలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడే పార్టీలకు అండగా ఉంటూ అనునిత్యం ప్రజల శ్రేయసే కోసం పని చేస్తున్న విలేకరుల ఇండ్లపై వాహనాలపై దాడి చేయడం పిరికిపంద చర్య అని వారిని వెంటనే పోలీసులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అతనికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో కొందరు యువకులు మద్యానికి, గంజాయికి చెడు అలవాట్లకు బానిసై గ్రామ ప్రజలపై అరాచకాలు సృష్టిస్తున్నారని వీరిని కఠినంగా శిక్షించాలని కోరారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రాత్రి సమయాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అని ఆయన తెలిపారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అడ్మినిస్ట్రేటివ్ కమిషనర్ నందకిషోర్



కామేపల్లి, జూలై 18, (ప్రభాతవార్త): కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నందకిషోర్ మంగళవారం పర్యవేక్షించారు.ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు పై పలు సూచనలు, సలహాలు వైద్యసిబ్బందికి ఈ సందర్భంగా చేశారు.డాక్టర్ బి.సైదులు, ఎంసీహెచ్ పీవో,స్థానిక డాక్టర్లు నెల్లూరి చందన,జి.శిరీష,హెచ్ఇవో బి.దూస్‌సింగ్,ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కామేపల్లి, జూలై 18 (ప్రభాతవార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల కామేపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ కోట రవికుమార్,ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి,ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ మంగళవారం కోరారు.వాతావరణ శాఖ జారీ చేసిన సూచనల ప్రకారం రెండు రోజుల పాటు మండలంలో భారీ వర్షాలు, అక్కడక్కడా పిడుగులు పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలనికోరారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్లనుండి బయటకు రావొద్దని వారు కోరారు.విద్యుత్ ప్రమాదాల పట్ల కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## మండల వ్యాప్తంగా 7,327 మందికి నులిపురుగుల నివారణ మాత్రలు

డాక్టర్లు ఎన్.చందన, జి.శిరీష

కామేపల్లి, జూలై 18 (ప్రభాతవార్త): కామేపల్లి మండల వ్యాప్తంగా 7,327 మందికి ఈనెల 20న నులిపురుగుల నివారణ మాత్రలను మింగించడం జరుగుతుందని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెల్లూరి చందన,జి.శిరీష మంగళవారం తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల నివారణ దినంగా పరిగణించి 1సంవత్సరం నిండిన పిల్లల దగ్గర నుండి 19సంవత్సరముల వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ 400ఎంజీ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు.నులిపురుగుల వలన పిల్లలలో శారీరక మానసిక ఎదుగుదల లోపించు



దం, రక్తహీనతకు ప్రధాన కారణం అవుతాయిఅన్నారు. మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో 7,327 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజన అనంతరం అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. వేరాతాదు 1సంవత్సరం నుండి 2సంవత్సరాల పిల్లలు 200మి.గ్రాములు 2స్పూన్ల మధ్య మాత్రమే పొడిచేసి నీళ్ళలో కలిపి మిగించవలెనని, 2 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి 400మి. గ్రా... నమిలించి మింగించవలెనని కోరారు.ఎన్‌డీడీ కార్యక్ర మంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన

నడిగూడెం, జూలై 16 (ప్రభాతవార్త): సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలో భిక్షాటన చేశారు. బెల్లంకొండ సత్యనారాయణ, రాధాకృష్ణ, మల్లెల వెంకన్నలు సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడం అన్యాయమన్నారు.

## అర్హులైన వారందరికి దళిత బంధు ఇచ్చి ఆదుకోవాలి

కామేపల్లి, జూలై 18 (ప్రభాతవార్త): ప్రభుత్వం దళితులకు ఎన్నికలకు ముందు అనంతరం ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు



రాయబారపు కవిరాజు డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికి దళిత బంధు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.కామేపల్లి మండలం కొత్త లింగాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొత్త రాజకీయ నాటకానికిఅధికార పార్టీ శ్రేణులు ఇక్కడ శ్రీకారం చుట్టారని ఆరోపించారు.దళిత సీఎం హామీ, 3ఎకరాల భూమి, చర్మకారులకు పింఛన్ వంటి హామీలు ఇచ్చి ప్రభుత్వం దళితుల్ని నయవంచనకు గురి చేసిందని అన్నారు.ఎస్సీ ఉప కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న వారికి దళిత కాంగ్రెస్ తరుపున తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు మాలపోలు చంద్రశేఖర్, గాజుల ముత్తమ్మ, హెచ్చు రాములు,హెచ్చు జాను, తడికమల్ల శ్రీను, వంగూరు శ్రీను, మంద వెంకటరాములు, వంగూరి రమేష్, నాగులు, వంగూరి రాజేష్, మంద పరుశురాం, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ శివ, ఆలోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జరగబోయే ఎన్నికలకు..
# ముమ్మర ఏర్పాట్లు



**1439 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
**జిల్లా వ్యాప్తంగా 11లక్షల 67వేల ఓట్లు**
**18ఏళ్ళు నిండిన వారు ఓటరుగ్గా నమోదు కాండి...**
**ఈవీఎం ద్వారా ఓటింగ్ ప్రక్రియ**
**ఓటర్లు మార్పులు చేర్పులకు అవకాశాలు**
**ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు**
**విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ వెల్లడి**



**ఖమ్మం, జూలై 18, ప్రభాతవార్త ః**
త్వరలో జరగోయే అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పరిషత్ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను క్షేత్రస్ధాయి నుంచి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అందులో భాగంగా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పనితీరు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారకాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి రాజకీయ పార్టీల సమన్వయంతో ఎప్పటికప్పుడు ఓటర్లనుర చైతన్య పరుస్తూ ఎక్కడ ఇటువంటి అవాంచనీయ ఘటనలకు తావు లేకుండా పూర్తి స్ధాయిలో ఎన్నికలను నిర్వహించేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు.

18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మారినప్పుడు ఫారం - 8 ద్వారా మార్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈవీఎం ద్వారా ఓటింగ్ నిర్వహిస్తున్నామని, పలు పోలింగ్ కేంద్రాలలో వివి ఫ్యాడ్‌లను ఏర్పాట్లు చేస్తున్నామని, నమ్మకం గురించి ఎందుకు ఎటువంటి అపోహలకు తావు లేకుండా అన్ని రాజకీయ పార్టీలకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.

**- 5నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారుల నియామకం**

ఖమ్మం జిల్లాలోని 5నియోజకవర్గంలో ఎన్నికల్లో నిర్వహించేందుకు అధికారులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను ఎన్నికల కమిషన్ నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గత వారం ఈ నియామకపు ఉత్తర్వులు వెలువడ్డాయని వివరించారు. ఖమ్మం అసెంబ్లీకి ఆర్‌వోగా ఖమ్మం నగరపాలక కమిషనర్ ఆదర్శ సురభి, సత్తుపల్లి అసెంబ్లీకి కల్లూరు ఆర్డీవో, మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్వోగా ఖమ్మం ఆర్డీవో వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు కలెక్టర్ స్ధానిక సంస్ధలు, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి రైల్వే ఎస్‌డిఎల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. మండలాలు వారీగా తహశీల్దార్ ఏఆర్వోలుగా బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లాలో 1439పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 11లక్షల 67వేల 77మంది ఓటర్లు ఉన్నారని, వీటిల్లో పురుషుల ఓటర్లు 5లక్షల 69వలే 211 మంది, మహిళ ఓటర్లు 5లక్షల 97వేల 788 మంది ఓటర్లు ఉండగా, మరో 78మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్‌ఆర్ఐ ఓటర్లు 143 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని 5అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్ ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్ధాయి నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక కమిషనర్ ఆదర్శ సురభి, ట్రైఇ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అపమ్రత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా**

**కొత్తగూడెం, జూలై 18 - ప్రభాతవార్త:**
భారీ వర్ష సూచన నేపద్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అధికారులను ఆదేశించారు. జిల్లాలో రానున్న మూడు రోజులు పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించినట్లు ఆమె తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికల నేపద్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావొద్దని కలెక్టర్ సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 08744-241950 కంట్రోల్ రూమ్ నంబర్‌కు కాల్ చేయాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. గ్రామ స్థాయినుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందని, దాటే ప్రయత్నం చేయొద్దని ప్రమాదం పొంచి ఉన్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## సింగరేణి హైస్కూల్లో తాత్కాలిక ఉపాధ్యాయ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ నందు తాత్కాలిక పద్దతిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పని చేసేందుకు తగిన అర్హత కలిగిన అభ్య ర్థుల నుండి దరఖా స్తులు ఆహ్వానిస్తు న్నట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్స నల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన మంగళ ాారం విలేకరులతో మాట్లాడారు. బ్యాచిలర్ డిగ్రీలో ప్రధాన సబ్జెక్ట్ ఇంగ్లీష్ కలిగి ఉండాలని, యూజీసీ ద్వారా గుర్తించ ాబడిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50 శాతం మార్కు లతో ఆంగ్లంలో పోస్టుగ్రాడ్యూ యేట్ డిగ్రీ, ఎన్‌సీటీఈ గుర్తించ ాబడిన మెథడాలజీ సబ్జెక్టుగా ఇంగ్లీష్‌తో బీఈడీ కలిగి ఉన్నవా రు ఈ తాత్కాలిక ఉద్యోగ నియామకానికి అర్హులని అన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 22 తేదీ సాయంత్రం 4 గంటల లోపు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులు సింగరేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలికి అందజేయాలని ఆయన తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు



**- పాల్వంచ డీఎస్పీ వెంకటేష్**

**పాల్వంచ క్రైం, జూలై 18 - ప్రభాతవార్త:**
యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ అన్నారు. స్ధాని కేఎల్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సిగరెట్, మందు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవడమే ఒక ఫ్యాషన్‌గా భావిస్తున్నారని, యవ్వనంలో మత్తు పదార్థాలకు బానిసలు అయితే ఆ ప్రభావం వారి యావత్ కుటుంబంపైన పడుతుందని అన్నారు. జల్సాల మోజులో పడి యువకులు తమ ఆరోగ్యం, కుటుంబ పరువు, దేశ భవిష్యత్తును గాలికి వదిలేస్తున్నారని, ఈ పరిణామం దేశానికి వెన్నుముకగా భావించే యువతకు సరికాదన్నారు. విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలుగుతూ కేవలం విద్యపైనే దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను అదిరోహించాలని, తద్వారా సమాజానికి ఆదర్శంతులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ వినయ్‌కుమార్, రూరల్ ఎస్సై శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ సురేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్, వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్, రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజినల్ మేనేజర్ సెల్ : 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్ : 90591 02555